ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 08-01- 2025 సంపుటి: 15 , సంచిక: 280, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




## బ్యాంకులదే పూర్తి బాధ్యత


- మోసపూరిత లావాదేవీలకు పరిహారం ఇవ్వాలి..
- సుప్రీంకోర్టు కీలక తీర్పు

న్యూఢిల్లీ, జనవరి 7: కస్టమర్ కేర్ మోసాలు.. మాల్‌వేర్‌తో ఖాతాలను ఖాళీ చేసే సైబర్ నేరాల విషయంలో బాధితులకు ఊరట కలిగించేలా సుప్రీం కోర్టు కీలక తీర్పునిచ్చింది. అనుమతి లేని/మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా తమ ప్రమేయం లేకుండానే ఖాతాలోని డబ్బు పోగొట్టుకున్న బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. బ్యాంకులు పరిహారం ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. అయితే.. భారతీయ రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బీఐ) 2017 జూలై 6న ఇచ్చిన సర్క్యులర్‌లో పేర్కొన్నట్లుగా బాధితులు మూడ్రోజుల్లో ఫిర్యాదు చేస్తే.. థర్డ్‌పార్టీ యాప్, వ్యక్తుల ద్వారా జరిగే మోసాల విషయంలోనూ బాధితులకు ఊరట కలిగించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని స్పష్టం చేసింది.

తరువాయి 2వ పేజీలో...

## కేటీఆర్ క్వాష్ పిటిషన్

# కొట్టివేత



### నిధుల దుర్వినియోగం కనిపిస్తోందన్న హైకోర్టు..



**లొట్టపీసు కేసు పెట్టి శునకానందం!**

రేవంత్.. నువ్వు మొగోనివైతే ఫార్ములా-ఈపై చర్చకు రా!
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

## ఫార్ములా-ఈ.. రేపు ఏసీబీ విచారణకు కేటీఆర్

ఆయన అరెస్టుకు మార్గం సుగమం!.. నేడు హాజరవనున్న అర్వింద్‌కుమార్
లాయర్ల సమక్షంలోనే విచారణ జరగాలి.. నేడు హైకోర్టులో కేటీఆర్ పిటిషన్
గ్రీన్ కో కార్యాలయాలకు ఏసీబీ.. హైదరాబాద్, మచిలీపట్నంలో తనిఖీలు
కీలక రికార్డుల స్వాధీనం! ఏసీబీ ఆఫీసుకు బంజారాహిల్స్ పోలీసులు..
16న విచారణకు రండి.. కేటీఆర్‌కు ఈడీ సమన్లు

హైదరాబాద్, జనవరి 7 (ప్రజాకలం): ఫార్ములా-ఈ కారు రేసు కేసు విచారణలో అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు దూకుడు పెంచారు. కేటీఆర్ విచారణకు సంబంధించి అన్ని రకాల డాక్యుమెంట్లను సేకరిస్తున్నారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేయడంతో పాటు కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని హైకోర్టు స్పష్టం చేయడంతో ఆయన అరెస్టుకు మార్గం సుగమమైనట్లేనని భావిస్తున్నారు. గురువారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరు కావాల్సి ఉండడంతో బీఆర్ఎస్ నేతలు తమ లీగల్ టీంతో చర్చలు జరిపారు. తదుపరి కార్యాచరణపై చర్చించారు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ కేటీఆర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయగా.. దానిపై రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ దాఖలు చేసింది. దీంతో ఆయనకు అరెస్టు నుంచి రక్షణ

తరువాయి 2వ పేజీలో...

## కాంగ్రెస్, బీజేపీ మధ్య

# తీవ్రఘర్షణ..

బీజేపీ కార్యాలయంపై దాడికి యూత్ కాంగ్రెస్ నేతల యత్నం
అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు..
దాడికి ప్రతిగా కాంగ్రెస్ ఆఫీసు ముట్టడికి బీజేపీ నేతల యత్నం..
ఇరుపార్టీల నేతలపై కేసులు.. 8 మంది కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్



హైదరాబాద్, జనవరి 7 (ప్రజాకలం): ప్రియాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేశ్ బిదూరీ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ.. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం మెరుపుదాడికి యత్నించారు. వారిని బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో.. దాదాపు గంటన్నరపాటు ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ దాడికి ప్రతిగా.. బీజేపీ శ్రేణులు కూడా గాంధీభవన్ వరకు వెళ్లడంతో రెండుచోట్లా కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం పన్నెండు నుంచి పన్నెండున్నర గంటల సమయంలో సుమారు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మరో నాలుగు వాహనాలపై మరి కొంతమంది నాయకులు బీజేపీ ఆఫీసు వద్దకు వచ్చారు.


తరువాయి 2వ పేజీలో...

## మార్చి నెలాఖరుకు మెట్రో డీపీఆర్‌లు సిద్ధం



శామీర్‌పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభ స్టేషన్ వద్ద భారీ కూడలి
హెచ్‌జీసీఎల్ ఆధ్వర్యంలో రేడియల్ రోడ్ల నిర్మాణం
మెట్రో, ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై
ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్, జనవరి 7: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్‌లో మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేసారి ప్రారంభమయ్యేలా చూసుకోవాలని, అధునాతన వసతులతో భారీ కూడలి ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు ప్రతి పనికి నగరంలోకి రావాల్సిన అవసరం లేకుండా అన్నీ అక్కడే అందుబాటులో దొరికేలా కూడలిని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం మంగళవారం తన నివాసంలో పురపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ), జేబీఎస-శామీర్ పేట మెట్రో (22కి.మీ), ప్యారడైజ్ - మేడ్చల్ మెట్రో (23కి.మీ) మార్గాలకు సంబంధించిన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కాగా ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. అలైన్‌మెంట్ రూపొందించే సమయంలో క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలని, మేడ్చల్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్‌లను పరిగణనలో ఉంచుకుని మెట్రో లైన్ తీసుకెళ్లాలని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం చెప్పారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులతో హైదరాబాద్‌కు

# తిరిగొస్తాం

### ఎమ్మార్పీఎస్ ఏ రాజకీయ పార్టీకి అనుకూలం కాదు: మందకృష్ణ మాదిగ

హైదరాబాద్, జనవరి 7 (ప్రజాకలం): వంద డప్పులతో గ్రామాలకు వెళుతున్నాం, లక్ష డప్పులతో హైదరాబాద్‌కు వస్తాం, డప్పులతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తామని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. 'వేల గొంతులు.. లక్ష డప్పుల' కార్యాక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వరకు పది జిల్లాల రథయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి మందకృష్ణ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ డప్పు వాయించి ప్రచార రథాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 30ఏళ్ల ఉద్యమానికి 30 రోజుల సమయాన్ని కళాకారులంతా కేటాయించి ప్రజలలోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. వంద డప్పులతో ప్రజల్లోకి వెళుతున్నామని, ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్‌కు తిరిగి వస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతోనే దీటైన సమాధానం చెబుతామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని, వారు వర్గీకరణకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి దానిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

## పట్టణ సమగ్ర అభివృద్ధికి

# ప్రణాళిక బద్ధంగా చర్యలు

- రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు
- మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు
- 6 నెలలో పురపాలక కార్యాలయం పూర్తి చేయాలి
- 24 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు




మంథని,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) : మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి మంథని పట్టణంలో పర్యటించి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు.నేడు పురపాలక కార్యాలయం,డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్,కంపోస్ట్ షెడ్,ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్,టాయిలెట్స్,వేయింగ్ బ్రిడ్జ్ పెద్దపల్లి, గోదావరిఖని,కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు.పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్,పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్,లైన్ గడ్డ,గంగాపురి క్రాస్ రోడ్,గిట్ల రమణారెడ్డి విగ్రహం,

తరువాయి 2వ పేజీలో...

# మీకు అండగా నేనుంటా..

## వైద్య ఖర్చులన్నీ భరిస్తా.. మీకు జరగరాని నష్టం జరిగింది

శ్రీతేజ తండ్రి భాస్కర్‌తో హీరో అల్లు అర్జున్
కిమ్స్‌కు వెళ్లి బాలుడిని పరామర్శించిన సినీ నటుడు
ఆరోగ్య పరిస్థితిపై వాకబు.. 20 నిమిషాలు ఆస్పత్రి వద్దే
పోలీసులకు ముందే సమాచారం.. ఆస్పత్రి వద్ద బందోబస్తు



హైదరాబాద్, జనవరి 7 (ప్రజాకలం): 'మీకు జరగరాని నష్టం జరిగింది...మీకు అండగా నేనుంటా. ఇలా జరుగుతుందని అనుకులేదు. బాబు పూర్తిగా కోలుకునే దాకా బాధ్యత నాదే. వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులన్నీ భరిస్తాను' అని శ్రీతేజ తండ్రి భాస్కర్‌తో సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. మంగళవారం ఉదయం పది గంటలకు అల్లు అర్జున్ కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజను ఆయన పరామర్శించారు. గతనెల 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని హుటాహుటిన సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నాడు. అయితే పరామర్శ కోసం కిమ్స్ ఆస్పత్రికి వెళ్లేముందు తమకు సమాచారం ఇవ్వాలని రాంగోపాల్‌పేట్ పోలీసులు అల్లు అర్జున్‌కు గతంలోనే నోటీసులిచ్చారు. మంగళవారం ఉదయం అల్లుఅర్జున్ ఆస్పత్రికి వస్తున్నారని సమాచారం రావడంతో ఆస్పత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రి సిబ్బందిని కూడా ఆ పరిసరాల్లో లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అల్లు అర్జున్ ఆస్పత్రికి రాకమునుపే తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. అల్లు అర్జున్ ఆస్పత్రికి వచ్చాక దిల్‌రాజ్‌తో కలిసి శ్రీతేజ వద్దకు వెళ్లారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిని కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ సంబిత్ సాహూను అడిగి తెలుసుకున్నారు. బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న శ్రీతేజ తండ్రి బాస్కర్ వద్దకు వెళ్లి పరామర్శించారు. 'మీకు అండగా ఉంటాను. ఎలాంటి ఆందోళనా వద్దు. నేను అన్ని చూసుకుంటా' అని భరోసా ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు అల్లు అర్జున్ ఆస్పత్రిలోనే ఉన్నారు. కాగా శ్రీతేజ ఆరోగ్యం నిలకడగా ఉందని కిమ్స్ వైద్యులు వివరించారు. వెంటిలేటర్, ఆక్సిజన్ అవసరం లేకుండా శ్రీతేజకు వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి యాంటిబయా టిక్స్ అందించడం లేదని, బాలుడు క్రమంగా కోలుకుంటున్నాడని చెప్పారు. అప్పడప్పుడు జ్వరం వచ్చి.. తగ్గుతోందని వెల్లడించారు. కొన్నిసార్లు కళ్లు తెరిచి చూస్తున్నాడని, అయితే ఎవరినీ గుర్తించడం లేదని, ఎవరైనా పిలిచినా పలకడం లేదన్నారు.

# కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత

మొదటి పేజీ తరువాయి...

లభించకపోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఫార్ములా-ఈ రేసు తొలి ఒప్పందంలో స్పాన్సరర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్‌జెన్, దాని మాతృ సంస్థ గ్రీన్ కో కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు చేశారు. ఏపీ, తెలంగాణలో మొత్తం ఆరు చోట్ల ఏసీబీ బృందాలు సోదాలు చేశాయి. హైదరాబాద్‌లోని మాదాపూర్, జూబ్లీహిల్స్‌లోబీ మచిలీపట్నంలోని కార్యాలయాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. మచిలీపట్నంలోని గ్రీన్‌కో సంస్థ ఎండీ చలమలశెట్టి సునీల్ ఇంట్లో గ్రీన్‌కో, ఏస్ నెక్స్ట్ జెన్ కార్యాలయాలను నడుపుతున్నారు. స్థానిక పోలీసులకు సైతం సమాచారం ఇవ్వకుండా తెలంగాణ ఏసీబీ అధికారులు ఈ కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ పనిచేసే సిబ్బందిని మినహా ఎవరినీ లోపలికి అనుమతించలేదు. కార్యాలయంలోని కీలక రికార్డులు, కంప్యూటర్లు, ల్యాప్‌టాపలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఫార్మలా-ఈ కారు రేసు కేసులో భాగంగానే గ్రీన్‌కో కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు మచిలీపట్నంలో చెప్పారు. ప్రతి అంశాన్ని పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

**నేడు ఏసీబీ ముందుకు అర్వింద‌కుమార్..**

ఫార్ముల-ఈ కారు రేసు కేసుకు సంబంధించి కీలక వ్యవహారాలు చక్కదిద్దిన నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద కుమార్‌ను బుధవారం ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కేటీఆర్‌ను విచారించడానికి ముందే అర్వింద‌కుమార్‌ను ప్రశ్నించడం వల్ల కేసు దర్యాప్తుకు సంబంధించిన కీలక అంశాలు బయటపడతాయని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఎఫ్ఈవో, ఏస్ నెక్స్ట్‌జెన్, పురపాలక శాఖకు మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం అమల్లో ఉండగా.. రెండోసారి స్పాన్సరర్‌ను తప్పించి పురపాలక శాఖ, ఎఫ్ఈవో ఎందుకు ఒప్పందం చేసుకోవాల్సి వచ్చింది? తొలి ఒప్పందంలో భాగంగా రెండో సెషన్‌కు స్పాన్సరర్ కంపెనీ ఫీజు చెల్లించాల్సి ఉండగా ఎవరి ఆదేశాలతో హెచ్ఎండీఏ నుంచి రూ.46 కోట్లు విదేశీ కరెన్సీలో చెల్లించారు? అనే విషయాలపై అర్వింద కుమార్ నుంచి వివరాలు సేకరించనున్నారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారతానంటూ ఇప్పటికే ఆయన ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిన క్రమంలో విచారణ తర్వాత అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో తెర ముందు, వెనక జరిగిన విషయాలు బయటపెడితే మాత్రం కేటీఆర్ అరెస్ట మరింత సులభం అవుతుంది. అర్వింద‌కుమార్ అప్రూవర్‌గా మారితే ఆయన బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవచ్చు. '

**16న విచారణకు రండి: ఈడీ**

ఫార్మ్ములా-ఈ కారు రేసుకు సంబంధించి ఫెమా నిబంధనల ఉల్లంఘన ప్రకారం దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులు కేటీఆర్‌ను ఈ నెల 16న విచారణకు రావాలని తాజాగా సమన్లు జారీ చేశారు. ఈ కేసుకు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిని బుధవారం ఈడీ అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే ఒకసారి ఈడీ నుంచి సమయం కోరిన బీఎల్ఎన్ రెడ్డి, నేటి విచారణకు తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని, ఆయన మరోసారి సమయం కోరితే మాత్రం తదుపరి చట్టపరమైన చర్యలకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. న్యాయవాదిని అనుమతించకపోవడంపై హైకోర్టుకు..న్యాయవాదితో కలిసి ఏసీబీ విచారణకు అనుమతించకపోవడంపై బుధవారం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. తన విచారణ న్యాయవాదుల సమక్షంలో జరిగేలా చూడాలని కోరతానన్నారు.

**ఏసీబీ కార్యాలయానికి బంజారాహిల్స్ పోలీసులు..**

ఫార్ముల-ఈ కారు రేసు దర్యాప్తులో విచారణలు, అరెస్టులు ప్రారంభం కానున్న క్రమంలో బంజారాహిల్స్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు మంగళవారం ఏసీబీ కార్యాలయానికి వచ్చారు. ఏసీబీ ఉన్నతాధికారుల నుంచి వారికి కొన్ని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. కేటీఆర్ తదితరుల విచారణ సమయంలో బందోబస్తుపై, ఒకవేళ అరెస్టులు జరిగితే అవసరమైన ఎస్కార్ట్ గురించి ఏసీబీ నుంచి పోలీసులకు సూచనలు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కమిషనర్‌తో కూడా ఏసీబీ ఉన్నతాధికారులు మాట్లాడినట్లు సమాచారం.

# కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్రఘర్షణ..

మొదటి పేజీ తరువాయి...

లోపలికి దూసుకుపోవడానికి ప్రయత్నించారు. పోలీసుల సమక్షంలోనే బారికేడ్లను తొలగించి కొందరు అవతలివైపు దూకారు. కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లు విసిరారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు వారిని అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల నేతలు ఆగ్రహంతో ఊగిపోతూ పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఫ్లెక్సీలు చింపేశారు. తోపులాటలు, దూషణలతో అక్కడ పరిస్థితి రణరంగంగా మారింది. నిరసనకారులు ప్రధాని నరేంద్రమోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యాలయం లోపల ఉన్న బీజేపీ నాయకులకు గాయాలయ్యాయి. ముగ్గురు సెక్యూరిటీ గార్డులు, పలువురు బీజేపీ నేతలతోపాటు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్‌కు గాయాలయ్యాయి.

**కాంగ్రెస్ కార్యాలయంపైకి..**

తమ పార్టీ ఆఫీసుపై కాంగ్రెస్ నేతల దాడిని నిరసిస్తూ.. 30-40 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు కొందరు గాంధీభవన్ ముట్టడికి బయల్దేరారు. అడ్డుకున్న పోలీసులను తోసేసి అక్కడికి చేరుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

పోలీసులు నచ్చ జెప్పినా వినలేదు. దీంతో భద్రతా బలగాలు నాలుగువైపులా వారిని చుట్టుముట్టి బలవంతం గా ఈడ్చుకెళ్లి వ్యాన్‌లోకి ఎక్కించారు. బైక్‌లపై గాంధీభవన్ వైపు వెళ్లేందుకు యత్నించిన పలువురు కార్యకర్తలను కూడా పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. కాగా.. కాంగ్రెస్ నేతల దాడిలో గాయపడిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లును నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించారు. ఆయన్ను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్.. ఆయన తలకు బలమైన గాయం అయిందని తెలిపారు. కాగా.. బీజేపీ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి ఎనిమిది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 40 నుంచి 60 మంది వరకు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, మరింత మందిని అదుపులోకి తీసుకుంటామని అబిడ్స్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు.. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించిన బీజేపీ నేతలపై బేగంబజార్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇరుపార్టీల పరస్పర దాడుల నేపథ్యంలో నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయిపోయింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కాగా.. ఈ దాడులను అంచనా వేయడంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# బ్యాంకులదే పూర్తి బాధ్యత

మొదటి పేజీ తరువాయి...

గువాహటికి చెందిన పల్లభ్ భౌమిక్ అనే బాధితుడి విషయంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. బాధితుడు 2021లో ప్రపంచ దిగ్గజ గార్మెంట్స్ సంస్థ లూయీఫిలిప్ నుంచి రూ.4 వేలు వెచ్చించి, ఓ బ్లేజర్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత.. దాన్ని వాపస్ చేస్తానంటూ లూయీఫిలిప్ వెబ్‌సైట్‌లో కస్టమర్ కేర్‌కు సమాచారం ఇచ్చారు. తనకు రూ.4 వేలను వెనక్కి ఇవ్వాలని కోరారు. అయితే.. 2021లో లూయీఫిలిప్ వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురై.. ఆ సైట్ నియంత్ర హ్యాకర్ల చేతికి వెళ్లిపోయింది. వెబ్‌సైట్‌లో కస్టమర్‌కేర్‌ను సంప్రదించినట్లు బాధితుడు భావించినా.. దీన్ని సైబర్ నేరగాళ్లు అవకాశంగా మలచుకుని, లూయీఫిలిప్ మేనేజర్ పేరుతో ఫోన్ చేశారు. "తప్పకుండా మీ సొమ్మును తిరిగి ఇస్తాం. అయితే.. మీరు మేము పంపే లింకు ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి" అని సూచించారు. బాధితుడు ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయగానే.. అతని ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.94,204.80 గూగుల్‌పే ద్వారా సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ అయ్యింది. తన ఖాతా ఖాళీ అవ్వడంతో బాధితుడు ఎస్‌బీఐ కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి, జరిగిన మోసంపై ఫిర్యాదు చేశారు. అయితే గూగుల్‌పే ద్వారా లావాదేవీలు జరిగినందున తాము బాధ్యులం కాదని కస్టమర్‌కేర్ సిబ్బంది సమాధానమిచ్చారు. దాంతో బాధితుడు గువాహటి పోలీసులు, అసోం సీఐడీ సైబర్ క్రైమ్ సెల్, జాతీయ సైబర్ నేరాల నమోదు పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించినా.. న్యాయం జరగకపోవడంతో గువాహటి హైకోర్టును ఆశ్రయించారు. ఈలోగా నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నేరం జరిగిన 24 గంటల్లోనే బాధితుడు ఫిర్యాదు చేశారని, ఎస్‌బీఐదే లోపమని హైకోర్టు సింగిల్ బెంచ్ స్పష్టం చేసింది. అతను కోల్పోయిన రూ.94,204.80ని తిరిగి ఇచ్చేయాలని తీర్పునిచ్చింది. ఆ తీర్పుపై ఎస్‌బీఐ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. బాధితుడు గూగుల్‌పే ద్వారా డబ్బును బదిలీ చేశాడని, అతనికి ఓటీపీ కూడా వచ్చిందని బ్యాంకు తరఫు న్యాయవాదులు వాదనలను వినిపించారు. అయితే.. బాధితుడి పక్షానే న్యాయం ఉండడంతో.. ఎస్‌బీఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. తాజాగా ఈ కేసును విచారించిన జస్టిస్ జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం ఎస్‌బీఐనే తప్పుబట్టింది. "ఎస్‌బీఐ వద్ద అధునాతన సాంకేతికత ఉంటుంది. అనుమతి లేని/మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీలను గుర్తించి, నియంత్రించే అవకాశాలుంటాయి. బాధితుడి ప్రమేయం లేకుండానే ఆయన ఖాతాలోని సొమ్ము బదిలీ అయ్యింది. కాబట్టి.. ఎస్‌బీఐ అతనికి పరిహారంగా మొత్తం సొమ్మును తిరిగి ఇవ్వాల్సిందే" అని తీర్పునిచ్చింది. అదే సమయంలో బ్యాంకు ఖాతాదారులు కూడా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఓటీపీని ఇతరులకు చెప్పినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. ఖాతాదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

**ఆశారాంనకు మధ్యంతర బెయిల్**

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైల్లో ఉన్న ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపు(86)నకు మంగళవారం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల దృష్ట్యా మార్చి 31 వరకు బెయిల్ ఇస్తున్నట్టు ధర్మాసనం తెలిపింది. ఈ సమయంలో అనుయాయులు ఎవర్నీ కలుసుకోవద్దని షరతు విధించింది. ఆశ్రమంలోని శిష్యురాలిపై అత్యాచారం కేసులో ఆశారం యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నారు.

## 'ఫార్ములా-ఈ'లో కేటీఆర్‌ది తప్పేలేదు

### - కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటపడతారు: హరీశ్‌రావు

హైదరాబాద్, : "ఫార్ములా ఈ రేస్ వల్ల తెలంగాణకు మంచే జరిగింది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు. ఈ వ్యవహారంలో అవినీతికి ఆస్కారమే లేదు. ఆయన ఏ తప్పూ చేయలేదు" అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నందినగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండోసారి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహణ కోసం అడ్వాన్సు చెల్లించారని.. అందులో కేటీఆర్‌కు చేకూరిన లబ్ధి ఏమీ లేదన్నారు. ఆయనవైపు తప్పులేదు కాబట్టే విచారణకు సహకరిస్తున్నారని, తమకు న్యాయస్థానాలు, చట్టంపై గౌరవం ఉందని చెప్పారు. ఏసీబీ విచారణకు వెళితే ఆయన్ను 40 నిమిషాలు బయట నిల్చోబెట్టారని.. అయినా కేటీఆర్ ఓపికగా వ్యవహరించారన్నారు. ఇది కుట్రపూరితమైన కేసు అని, దీని నుంచి కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని సంపూర్ణ విశ్వాసంతో ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలదృష్టిని మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి ఈ తరహా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వేధింపులు, కక్షసాధింపు చర్యలు ఎంతోకాలం సాగవన్నారు. బీఆర్ఎస్ నేతలపై ఎన్ని కేసులు పెట్టినా.. భయపడేదిలేదని, సీఎం రేవంత్ అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకుంటే మంచిదని హరీశ్ రావు సూచించారు.

# లొట్టపీసు కేసు పెట్టి శునకానందం!

## రేవంత్.. నువ్వు మొగోనివైతే ఫార్ములా-ఈపై చర్చకు రా! : కేటీఆర్



హైదరాబాద్, జనవరి 7: ఫార్ముల-ఈ కారు రేసు వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగకపోయినా లొట్టపీసు కేసు పెట్టి కాంగ్రెస్ నేతలు శునకానందం పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పచ్చకామెర్ల వాళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని.. రూ.50 లక్షలతో పట్టుబడిన వ్యక్తి అందరినీ దొంగల్లాగానే చూస్తారని ఎద్దేవా చేశారు. మూర?పు ఆలోచనతోనే తనను ఈ కేసులో ఇరికించారని కేటీఆర్ అన్నారు. మంగళవారం నందినగర్‌లోని తన ఇంట్లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'లొట్టపీసు కేసుపెట్టి, కథలల్లి, శునకానందం పొందుతున్న చిట్టి నాయుడికి చెబుతున్నా. న్యాయవ్యవస్థ, న్యాయమూర్తులపై నాకు నమ్మకం ఉంది. నువ్వు పెట్టిన అక్రమ కేసు నుంచి బయటపడతా' అని చెప్పారు. హైకోర్టులో కేవలం క్వాష్ పిటిషన్ మాత్రమే కొట్టేశారని, దీనిపై తాము సుప్రీంకోర్టుకు వెళ్లామని తెలిపారు. అక్కడ న్యాయపోరాటం చేస్తామన్నారు. 'నేను నేరం చేశానని హైకోర్టు చెప్పలేదు. కానీ, నాకు శిక్ష పడుతుందని, ఏదేదో జరిగిపోతుందని చాలా లీకులు ఇస్తున్నారు. సీఎం చెప్పేవి సూక్తులు కావని అందరూ గుర్తించాలి. నిన్న నా హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించారు. ఏసీబీ కార్యాలయానికి వెళ్లిన నన్ను విచారణ జరిపితే ఏమవుతుందోనని రేవంత్‌రెడ్డి భయపడ్డారు. అందుకే నన్ను లాయర్లతో రావొద్దన్నారు. పట్నం నరేందర్‌రెడ్డి చెప్పని మాటలను ఎఫ్ఐఆర్‌లో రాశారు. అలా తప్పుడు రాతలు రాస్తారనే న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలన్నా. అందుకే 9న న్యాయవాది సమక్షంలో ఏసీబీ విచారణ జరిపేలా అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నా. ఏసీబీతోపాటు ఈడీ విచారణకు కూడా హాజరవుతా' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ముల-ఈ రేసింగ్ వ్యవహారంలో అరపైసా అవినీతి కూడా జరగలేదన్నారు.

**రేవంత్.. నువ్వు మొగోనివైతే..!**

తాను ఏ తప్పూ చేయలేదు కాబట్టే ధైర్యంగా విచారణకు హాజరవుతున్నానని కేటీఆర్ చెప్పారు. 'ఏదో జరిగిపోయిందని శునకానందం పొందడం కాదు. రేవంత్.. నువ్వు మొగోనివైతే జూబ్లీహిల్స్‌లో మీ ఇంటిదగ్గర ఉన్న చౌరస్తా వద్ద చర్చకు రా. టీవీలకు లైవ్‌లు పెట్టించు. నీకు అన్నీ వివరిస్తా' అని సవాల్ విసిరారు. 'మా ఇంట్రెస్ట్ ఫార్మర్. సీఎం ఇంట్రెస్ట్ ఫార్ములా' అని ఎద్దేవా చేశారు. చిట్టినాయుడు లీకులకు బీఆర్ఎస్ శ్రేణులు ఆకర్షితులు కావొద్దని, ఆయనేమీ చేయలేరని చెప్పారు. 'మీరు నా గురించి కాకుండా రైతులు, తెలంగాణ ప్రజల సమస్యలపై మాట్లాడండి. ప్రభుత్వాన్ని నిలదీయండి' అని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వేరు కాదని, ఇక్కడ ప్రభుత్వానికి రక్షణ కవచంలాగా బీజేపీ పనిచేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, జన్వాడ ఫాంహౌస్, ఇప్పుడు ఫార్ముల-ఈ.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఏడాదిగా ఇలా ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఒక బ్రోకర్ అయితే.. మంత్రి పొంగులేటి ఒక కాంట్రాక్టర్ అని వ్యాఖ్యానించారు. ఎన్నికల బాండ్ల విషయంలో బాంబులేంటని, ఆ మంత్రి మాటలు విచిత్రంగా ఉన్నాయని చెప్పారు. గతంలో ఆయన బీఆర్ఎసలోనే ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. కొడంగల్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.4,600 కోట్లు ఒక సంస్థతో కలిసి పొంగులేటి పంచుకున్నారని, దాన్నే క్విడ్ ప్రోకో అంటారని తెలిపారు. అన్ని పార్టీలకు ఇచ్చినట్లే గ్రీన్ కో వాళ్లు బీఆర్ఎసకూ ఎన్నికల బాండ్లు ఇచ్చారని, వారికి తామేమీ తిరిగి ఇవ్వలేదు కాబట్టి అది క్విడ్ ప్రోకో కాదని చెప్పారు. కొత్తగా మంత్రి పదవి వచ్చిందని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు గుంజుకుంటున్నారని, ఇంకా ఏవేవో చేస్తున్నారని, అవన్నీ ఎప్పుడో ఒకసారి బయటపడతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

**కేటీఆర్ ఇంటి వద్దకు నేతలు**

ఫార్ముల-ఈ కారు రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న ఆయన నివాసానికి బీఆర్ఎస్ ముఖ్యులు తరలివచ్చారు. పార్టీ శ్రేణులు కూడా అధిక సంఖ్యలో వచ్చారు. తీర్పు సమయంలోనే అక్కడికి చేరుకున్న ఆయన సోదరి ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు మాజీమంత్రులు, పలువురు కీలక నేతలు తదుపరి ఏం చేయాలన్నదానిపై చర్చలు జరిపారు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తారనే చర్చ జోరుగా సాగుతుండటంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఉదయం నుంచి నందినగర్‌లోని నివాసంలోనే ఉన్నారు. రాత్రికి కూడా తన విల్లాకు వెళ్లలేదు. ఆయనతోపాటు తల్లి శోభ, కేటీఆర్ సతీమణి శైలిమ కూడా నందినగర్‌లోనే ఉన్నారు.

**రేవంత్‌రెడ్డికే శిక్షపడుతుంది..** ఫార్ముల-ఈ కారు రేసు ఒప్పందాన్ని రద్దు చేసి.. ప్రభుత్వానికి నష్టం కలిగించినందుకు ఈ కేసులో రేవంత్‌రెడ్డికే శిక్ష పడుతుందని మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, ఒకరిద్దరు తాబేదారులైన అధికారుల సాయంతో సీఎం చేస్తున్న కుట్రలు, కుయుక్తులను ఛేదించి కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకు వస్తారని జోస్యం చెప్పారు. రేవంత్ సర్కారు బనాయించిన అక్రమ కేసులో ఏమీ లేదని, అంతా లొట్టపీసేనని ఎద్దేవా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ కూడా లాయర్‌తోనే విచారణకు హాజరయ్యారని, అలాంటప్పుడు కేటీఆర్‌కు ఎందుకు అనుమతి ఇవ్వరని ప్రశ్నించారు. రేసు జరగడానికి ఏడాది ముందే గ్రీన్ కో కంపెనీ బాండ్లు కొనుగోలు చేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకూ ఆ కంపెనీ విరాళాలు ఇచ్చిందని చెప్పారు. ఆ తర్వాత బీఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత, మాలోత్ కవిత, సునీతా లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జైలుకి వెళ్లి వచ్చిన రేవంత్ అందర్నీ జైలుకు పంపించాలని చూస్తున్నారని.. అందుకే కేటీఆర్‌పై అక్రమకేసు బనాయించి.. ఆయన్ను బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.

**దర్యాప్తు కొనసాగనివ్వడానికి ఈ ఆధారాలు చాలు: హైకోర్టు**

హైదరాబాద్: ఫార్ముల-ఈ రేసు కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌ను అరెస్ట్ చేయరాదన్న మధ్యంతర ఉత్తర్వులు తొలగిపోయాయి. అప్పీలుకు వెళ్లేందుకు వీలుగా పది రోజులపాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కేటీఆర్ తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని సైతం హైకోర్టు తోసిపుచ్చింది. ఫార్ముల-ఈ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై ఉన్న అభియోగాలను పరిశీలిస్తే ప్రాథమికంగా కేసు ఉందని జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం లేకుండా, ఆర్థికశాఖ అనుమతి పొందకుండా హెచ్ఎండీఏ నిధులను భారీ మొత్తంలో విదేశీ కంపెనీకి చెల్లించాలని పిటిషనర్ ఆదేశించారని గుర్తుచేసింది. "ఈ చెల్లింపులను పిటిషనర్ దురుద్దేశంతో చేయమని ఆదేశించారా? తన లబ్ధి కోసం చెల్లించమన్నారా? థర్డ్ పార్టీకి లబ్ధి కలిగించేందుకు చెల్లించాలని ఆదేశించారా? అన్న విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఆరోపణలన్నీ కలిపి పరిశీలిస్తే తప్పు జరిగినట్లు, హెచ్ఎండీఏ నిధులు దుర్వినియోగం అయినట్లు ప్రాథమికంగా కేసు కనిపిస్తోంది. దర్యాప్తు కొనసాగించడానికి ఈ అంశాలన్నీ సరిపోతాయి. అలాగే ఈ ఆరోపణలన్నింటిపై దర్యాప్తుకు, ఆధారాలు సేకరించడానికి తగిన అవకాశం, సమయం విచారణ సంస్థకు ఇవ్వాలి. 'స్టేట్ వర్సెస్ ఎం.మరిదాస్' కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన మరుసటి రోజే మద్రాస్ హైకోర్టు దాన్ని కొట్టేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దర్యాప్తు సంస్థకు తగిన అవకాశం ఇవ్వకుండానే ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడం సరికాదని పేర్కొంది. ప్రస్తుత కేసులోనూ డిసెంబరు 18న ప్రభుత్వం ఏసీబీకి ఫిర్యాదు చేసింది. 19న ఎఫ్ఐఆర్ నమోదైంది. 20న కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఆధారాలు సేకరించడానికి దర్యాప్తు సంస్థకు తగిన అవకాశం, సమయం ఉండాలి. దర్యాప్తుకు భంగం కలిగించడం తొందరపాటు చర్యే అవుతుంది. ఒకసారి ప్రాథమిక కేసు ఉందనే నిర్ధారణకు వచ్చిన తర్వాత.. దురుద్దేశం, నిజాయతీ లేకపోవడం, నిధుల దుర్వినియోగం, మూడో పార్టీకి లబ్ధి కలిగించడం వంటివన్నీ దర్యాప్తులో తేలాల్సిన అంశాలు. ఈ తీర్పులో చేసిన వ్యాఖ్యలన్నీ ప్రస్తుత పిటిషన్‌ను పరిష్కరించడానికి చేసినవి మాత్రమే" అని ధర్మాసనం పేర్కొంది. క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు, అరెస్ట్ చేయరాదన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేస్తున్నట్లు తెలిపింది.

**నేరం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో ఉండక్కర్లేదు..** ప్రత్యేకంగా ఒక నేరం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించాల్సిన లేదా నిరూపించాల్సిన అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. ఎఫ్ఐఆర్ ఎన్‌సైక్లోపీడియా కాదన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను ప్రస్తావించింది. "పిటిషనర్ పేర్కొంటున్నట్లు ఐపీసీ 409, అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1)(ఏ)లకు కావాల్సిన ముడిసరుకు ఎఫ్ఐఆర్‌లో లేదని అనుకున్నా దాన్ని కొట్టేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే నేరం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించాల్సిన అవసరం లేదు. జరిగిన నేరానికి సంబంధించిన ప్రాథమిక ఆరోపణ ఉంటే చాలు. సదరు ఆరోపణలపై దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. నమ్మడానికి వీలైన ఆరోపణలకు సంబంధించిన ప్రాథమిక కేసు ఉంటే దర్యాప్తు చేయొచ్చు. ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయని అనేక అంశాలు సైతం బయటకు రావచ్చు. ఎఫ్ఐఆర్‌లో పెట్టిన సెక్షన్లకు తగిన ముడిసరుకు లేకపోయినా.. ఇతర నేరాలకు దారితీసే అవకాశం ఉన్న పక్షంలో అలాంటి ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి వీలుండదు. ఉదాహరణకు ప్రస్తుత కేసులో పెట్టిన సెక్షన్లకు సంతృప్తికరంగా ఆధారాలు ఉండకపోవచ్చు. కానీ, ఐపీసీ సెక్షన్ 420 లేదా ఇతర నేరాలకు సంబంధించిన ప్రాథమిక కేసు అయితే స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి సందర్భంలో పూర్తిగా ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడం సరి కాదు. బీఎన్ఎసఎస 528 (క్వాష్ పిటిషన్)లో చూడాల్సినది.. ఒక నేరం జరిగిందా, లేదా? అని కాదు. నేరం జరిగిందని నిరూపించే తీవ్రస్థాయి ఆరోపణలు ఉన్నాయా? లేవా? అన్నదే హైకోర్టు చూడాలి" అని పేర్కొంది.

**క్వాష్ పిటిషన్‌లో మినీ ట్రయల్ చేయకూడదు**

ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి బీఎన్ఎసఎస 528 కింద కోర్టుకు ఉన్న అధికారాన్ని న్యాయానికి విఘాతం కలిగినప్పుడు, ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్న సందర్భంలో అత్యంత అరుదుగా వినియోగించాలని హైకోర్టు పేర్కొంది. "ప్రభుత్వ విభాగాలకు ఉన్న దర్యాప్తు అధికారాన్ని అడ్డుకోవడానికి సైతం పరిమిత అవకాశాలు ఉంటాయి. ఆరోపణలు సరైనవా? కావా? అనే అంశంలోకి వెళ్లి మినీ ట్రయల్ నిర్వహించడం కూడా సరికాదు. 'భజన్‌లాల్' కేసు నుంచి 'నిహారిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' కేసు వరకు సుప్రీంకోర్టు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. నేరపూరిత విశ్వాస ఘాతుకం అనే ఆరోపణకు ముడిసరుకు లేదని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే పేర్కొంటున్నారు. ఇందుకు ఉదాహరణగా 'కామన్ కాజ్' తీర్పును ఉదహరిస్తున్నారు. దవే వాదనతో మేం ఏకీభవించడం లేదు.

## పట్టణ సమగ్ర అభివృద్ధికి

# ప్రణాళిక బద్ధంగా చర్యలు

మొదటి పేజీ తరువాయి...

కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు.పట్టణంలో సమీకృత వెజ్,నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం,వివిధ వార్డులలో సిసి రోడ్లు,సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. మంగళవారం మొత్తం పట్టణంలో 24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు.6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు.గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదని,ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని,అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు.మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు,ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంతోషంగా ఉన్నారని,రుణమాఫీ,సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్ అందించడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా క్రింద అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు పెంచుతున్నామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,పెట్టుబడి సహాయం,రైతులు వివరాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్ లో సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్ రాజయ్య,ఈఈ సంపత్,ఏ.ఈ మౌనిక,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు



## ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా వాహనాలు నడపాలి

### ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

### రోడ్డు భద్రత మాసోత్సవాల్లో జిల్లా రవాణాశాఖధికారి శ్రీనివాస్

జగిత్యాల జనవరి 07 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి ): ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్ అనే మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలను జగిత్యాల ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్తంగా మంగళవారం జగిత్యాల కొత్త బస్టాండ్ లో డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించగా డిటిఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కాగా , జగిత్యాల పట్టణ సీ ఐ వేణుగోపాల్, ఎంవిఐ లు రామారావు, అభిలాష్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, కవిత రెడ్డి, ఆర్టీసీ, రవాణా శాఖ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతు రోడ్డు ప్రమాధాలు ఉగ్రవాధం, భూకంపాల కంటే ప్రమాధమని చెబుతూ ఎక్కువగా వీటివల్లే మరణిస్తున్నారని అన్నారు. చిన్న నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని చెబుతూ ప్రయానికుల బాధ్రతే లక్ష్యంగా వాహనాలు నడుపాలని ట్యాక్సీ, ఆటో, కార్లు, ఇతర పెద్ద వాహనాల డ్రైవర్లకు సూచించారు. దేశంలో ప్రమాధాలు 2 శాతం జరిగితే మృతులు ఎక్కువగా 11 శాతం ఉంటున్నారని, భద్రత నిజాజీవితంలో ముఖ్యమని పేర్కొన్నారు. మైనర్లు డ్రైవింగులో ప్రమాదం జరిగితే 199ఏ ప్రకారం మైనర్ తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ దారునికి శిక్ష పడుతుందని శ్రీనివాస్ తెలిపారు. 25 నుండి 30 ఏళ్ల యువత దేశానికి చాలా ముఖ్యమని చెబుతూ యువత ప్రమాదలా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.స్పీడులో ఏమరుపాటు పనికి రాధని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదలను నివారుంచవచ్చున్నారు. ప్రయానికులను సురక్షితంగా గమ్యం చేర్చుతుందని ఆర్టీసీ సంస్థకు మంచి పేరుందని దాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ నిర్లక్ష్యం, దూకుడుతోనే ప్రమాధాలు జరుగుతున్నాయని, తాగి డ్రైవింగ్ చేయారాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, అర్సీ బుక్, ఇన్సూరెన్స్ కలిగి ఉంటే ప్రమాదం జరిగితే భీమా వర్తిస్తుందని చెబుతూ హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాధాలను అరికట్టావాచ్చన్నారు. భారత దేశంలో రోగాల ద్వారా కాకుండా రోడ్డు ప్రమాదలా వల్లనే ఎక్కువగా చనిపోతున్నారని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. జరిమానాలు కడుతున్నారు కానీ ట్రిపుల్ రైడ్, సెల్ ఫోన్ మాట్లాపుతూ, లైసెన్స్ లేకుండా, రోడ్ సేఫ్టీ పాటించకుండా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారని వీటిని పోలీస్ శాఖ ఉపేక్షించదని సీఐ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాధలు జరుగకుండా, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడుపాలన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని పేరెంట్స్ కు ఆమె సూచించారు. హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ సునీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి సరఫరా..



ఇబ్రహీంపట్నం జనవరి 7 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి వంట పాత్రలను ప్రభుత్వం సరఫరా చేశారు. వంట పాత్రలను మంగళవారం ఎంఈఓ బండారి మధు వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అందరు ప్రధానోపాధ్యాయులు ఈ వంట పాత్రలను ఉపయోగిస్తూ మెనూ ప్రకారము పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారాన్ని పిల్లలకి అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు..

### ఇబ్రహీంపట్నం ఎస్సై ఏ అనిల్ కుమార్..



ఇబ్రహీంపట్నం జనవరి 7 (ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం యందు రోడ్డు భద్రత మాషోస్తావాల్లో భగంగా ఇబ్రహీంపట్నం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అనిల్ కుమార్ పాఠశాల విద్యార్థి, విద్యార్థినులకు రహదారి భద్రత నియమాలు, నిబంధనాల గురించి వివిధ అంశాలపైనా అవగాహన కార్యక్రమం ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కి కృష్ణవేణి టాంలేంట్ స్కూల్ విద్యార్థి

రుద్రంగి, జనవరి 07, (ప్రజాకలం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో నిన్నటి మంగళవారం నుండి జరుగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న హరిహరన్ అనే విద్యార్థి జిల్లా నుండి ఎంపిక కాగ అట్టి విద్యార్థి న్యాచురల్ ఫార్మింగ్ విభాగానికి స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్ అనే ఎక్స్ బిట్ లో ప్రదర్శన ఇవ్వనున్నాడు.




సైన్స్ ఫేర్ కు విద్యార్థి హరిహరన్ ఎంపికపట్ల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం మా స్కూల్ విద్యార్థి అవడం గర్వంగా ఉందని పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, గైడ్ టీచర్ కిరణ్ కుమార్ అన్నారు.

## జన సురక్ష ను వినియోగించుకోవాలి



గొల్లపెల్లి జనవరి 07 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులు గ్రామ ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి జన సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీల యొక్క లాభాలు వాటి ఉపయోగాలను వివరించారు ఫీల్డ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతు ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు చిన్న మొత్తంలో కడితే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని కార్మికులకు నిత్యం ఉపాధి పనులు చేసుకునే వారికి తక్కువ డబ్బులతో భీమా సౌకర్యం అందుబాటులో ఉందని అందరూ వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ అకౌంటెంట్ ఐశ్వర్య మాజీ సర్పంచ్ బలబక్తుల కిషన్ ఉప సర్పంచ్ మల్లారెడ్డి పంచాయతీ సెక్రెటరీ అజయ్ కొంద్ర గంగారెడ్డి గిద్దె నర్సమ్మ సి ఏ గాయత్రి జాన మల్లేష్ సిబ్బంది రాజు పాల్గొన్నారు

## చైనా మాంజ వినియోగిస్తే కఠిన చర్యలు

### - మెట్ పల్లి ఎస్సై కిరణ్

మెట్ పల్లి : ప్రతినిధి జనవరి 07 (ప్రజా కలం) చైనా మాంజా వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని, మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఎవరైనా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి ఎస్సై కిరణ్ హెచ్చరించారు. మెట్ పల్లి డివిజన్ పరిధిలో చైనా మాంజ విక్రయాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.




చైనా మాంజా కారణంగా పక్షులు, ద్విచక్రవాహనాల పై వెళ్లేవారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, ప్రాణాలు సైతం పోయే అవకాశం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. చైనా మాంజాను గాజు పిండి, ప్రమాదకరమైన రసాయనాలతో తయారు చేస్తారని, ఈ మాంజా అత్యంత ప్రమాదకరమైనది కాబట్టే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైనా మాంజాను నిషేధించిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఎవరైనా చైనా మాంజ అమ్మితే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి జైలు కి పంపించి, జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. పతంగులు ఎగురవేసేందుకు కాటన్ దారాలను మాత్రమే వాడాలని పేర్కొన్నారు. చైనా మాంజ అమ్మినా, నిలువ చేసినా, రవాణా చేసినా జైలు శిక్ష, జరిమానా ఎదురోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చైనా దారం అమ్మకం వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

### అంగన్వాడీ టీచర్స్.. హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం

# ఆర్డీవో కు వినతి




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 07(ప్రజా కలం) పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఆర్డీవో ను ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు కనీస వేతనం రూపాయలు18,000 ఇస్తామన్న హామీ అమలు చేయాలని ఇంటి అద్దెలు గ్యాస్ బిల్స్ ఇతర పెండింగ్ బిల్స్ మినీ టీచర్స్ వారి పదోన్నతికి పెంచిన జీతాలు 7,500 నుండి 13,650 రూపాయలు అమలు పరచకుండా గత తొమ్మిది నెలల నుండి ఆయా గౌరవ వేతనం అందిస్తున్నారు కావున పెండింగ్ మినీ వేతనాలు అందించాలి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఐ సి డి ఎస్ కు నిధులు పెంచాలన్నారు. అంగన్వాడి సెంటర్స్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆయా టీచర్ పోస్టులు భర్తీ చేయాలి మెనూ చార్జీలు ప్రియతమ ధరల ప్రకారం పెంచాలని, బి ఎల్ ఓ డ్యూటీ లు రద్దు చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు కు బిల్డింగ్స్, త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఇవ్వాలని, 5జి సెల్ ఫోన్లు ఇవ్వాలి గ్రాడ్యుటి 15 లక్షలు హెల్త్ కార్డులు ప్రతి నెల నూనె, పప్పులు, గుడ్లు నాణ్యమైనవి అందించాలని పై అంశాలు పరిశీలించి తక్షణం పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రధాన కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి, సుమలత, లావణ్య, శమీ%శీ% సుల్తానా, రోదసి, తదితర అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు

## మండల బిజెపి ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

### - కామారెడ్డి డిక్లరేషన్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్


ఎండపల్లి, జనవరి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల ఓబిసి శాఖ ఆధ్వర్యం లో ఎండపల్లి మండల తహసిల్దార్ కడార్ల రవికాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విదంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేసింది అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయిస్తామన్నా హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుంది అదేవిధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచ్చకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు




పోరాటం జరుపుతామని తెలియపరుస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్ మంచికట్ల రవి ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం కార్యదర్శి మామిడిపల్లి రమేష్ బూత్ ,అధ్యక్షులు మూల ప్రశాంత్ ,మంచికట్ల మహేందర్, రాయిల్లా నాగరాజు, కార్యకర్తలు సాగర్, స్వామి తదితరులు పాల్గొన్నట్లు బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్ తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాష్ట్ర రహదారి భద్రతా అవగాహన సదస్సు

### - వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచన




ఎండపల్లి, జనవరి 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర రహదారి భద్రతా మహోత్సవంలో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రములో గల స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్గటూర్ ఉమ్మడి మండల ఎస్సై ఆర్ ఉమాసాగర్ వారి పోలీసు సిబ్బందితో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్సై ఉమా సాగర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలను వినియో గించాలని ట్రాఫిక్ రూల్స్ అధిగ మిస్తే తగిన జరిమానాలు విధించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే రొడ్డు దాటాలని, బస్సు ఆగినపుడు మాత్రమే ఎక్కడం, దిగడం చేయాలని విద్యార్థులకు వివరించారు. తగిన వయసు లేకుండా, లైసెన్సు లేకుండా, చరవాణిలో మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిచే టిఎస్ యూటీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ..




జగిత్యాల జనవరి 07 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): టి ఏస్ యూ టీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి కె. రాము ఆవిష్కరణ చేశారు. కార్యక్రమం లో భాగంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు విద్య ఫలాలు అందేలా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నదని, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నదన్నారు.జిల్లాలోని విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందించే భాద్యత ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, డా. టి. శ్రీనివాస్, సుశీల, ఓజ్జ శ్రీనివాస్,జయంత్ కుమార్ జిల్లా బాద్యులు, మండల బాద్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు..

గోదావరిఖని, జనవరి 07 : (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియా దుర్గామాత ఆలయంలో ఆర్జి-1 లేడిస్ క్లబ్ అధ్వర్యంలో సాముహిక శ్రీఅనఘాష్టమి వ్రతం (నోము) వేణుగోపాలశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత-లలిత్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత-లలిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ వ్రతంతో ఆర్జి-1 ఏరియాలోని బంగ్లోస్ ఏరియా దుర్గామాత అమ్మవారి చల్లని దీవెనలతో అధికారులు, ఉద్యోగులు కలిసిమెలసి ఉండాలని, కృపకటాక్షాలు కలగాలని వేడుకున్నారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరి మీదా ఉండి అందరు సుఖసంతోషాలు కలిగి ఉ డాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెహెచ్ఎన్ గుప్తా. జీఎం భద్రత ఆర్టీ రీజియన్, కిరణ్ రాజ్ కుమార్, ఏజంట్ చిలుక శ్రీనివాస్ ఎసియంవో, నాగేశ్వర్రావు, సివిల్ క్వాలిటీ సభ్యులు లలిత, రశ్మి, సూర్యలక్ష్మి, సుధారాణి, నిర్మల, చిలుక లక్ష్మి, స్వరూప శిరీష, రజిత, సురేఖ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం

బుధవారం, జనవరి 8, 2025


## భారత్ లో తగ్గిన పేదరికం

భారత్ అభివృద్ధి చెందుతున్న భారత్ కాదు.. ఇప్పుడు అభివృద్ధి చెందిన భారత్. కొన్నేళ్లపాటు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తింపు పొందింది. గతంలో ఎన్‌సీఏఈఆర్ ఓ నివేదిక విడుదల చేసింది. తాజాగా ఎస్‌బీఐ కూడా ఈమేరకు నివేదిక సమర్పించింది. దశాబ్దాల కాలంలో భారత్ పేద దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటికీ పిల్లలు భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారు. నాలుగేళ క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా కారణంగా చాలా మంది జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాఇర్వహించిన సర్వేలో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. మేరకు నివేదిక తాజాగాడుదల చేసింది. 2024లో దేశంలో పేదరిక రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోవడంతో, ఎస్‌బిఐ అధ్యయనం కూడా దేశంలో తీవ్రమైన పేదరికం కనిష్టస్థాయికి తగ్గినట్లు స్పష్టం చేసింది. ఇది "సమగ్ర స్థాయిలో" భారతదేశంలో పేదరికం రేట్లు ఇప్పుడు 4-4.5 శాతం పరిధిలో ఉండవచ్చు. భావిస్తున్నాం. దీంతో దాదాపు తీవ్రమైన పేదరికం అత్యల్ప స్థాయిలో ఉంది అని అధ్యయనం పేర్కొంది. కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్) నివేదిక ఆధారంగా గత కొన్నేళ్లలో గ్రామీణ, పట్టణ పేదరిక స్థాయిలలో గణనీయమైన తేడాలు వచ్చాయని ఎస్‌బిఐ సర్వే హైలెట్ చేసింది. సర్వే ప్రకార గ్రామీణ పేదరికం 2024 ఆర్థిక సంవత్సరంలో 4.86 శాతంగా అంచనా వేయగా, ఇది 2023 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతంగా, 2012 ఆర్థిక సంవత్సరంలో 25.7 శాతం కంటే గణనీయంగా తగ్గింది. గడిచిన 12 ఏళ్ల క్రితం భారత్‌లో పేదరికం 21.2 శాతంగా ఉందని.. అది 2022?24 నాటిక ఏకంగా 12.7 శాతం మేర పడిపోయి 4.86 శాతానికి తగ్గినట్లు తెలిపింది. 2022? 24 లో దేశంలో పేదరికం 4.86 శాతంగా నమోదైనట్లు తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. ఈ వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం దేశంలో 2004?05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. ఇక 2011? 12 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ విజృంభించడం, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా గ్రామీణ వ్యసాయంపై కరోనా ప్రభావంత అంతగా లేదు. దీంతో పేదరిక 2022?24 నాటికి 4.86 శాతానికి తగ్గిందని వెల్లడించింది. ఇక ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సర్వే కూడా దేశంలో పేదరికం 5 శాతం తగ్గినట్లు తెలిపింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే (ఐహెచ్‌డీఎస్) ఇటీవల పూర్తి చేసిన వేవ్ 3 సహా వేవ్ 1, వేవ్ 2 సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సర్వే తెలిపింది. ఐహెచ్‌డీఎస్ నివేదిక ప్రకారం దేశంలో 2004- 05 మధ్య పేదరికం 38.6 శాతంగా ఉంది. అది 2011- 12 వచ్చే నాటికి 21.2 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత పలు సవాళ్లు ఎదురయ్యాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించి ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపింది. అయితే అలాంటి సవాళ్లు ఎదురైనా 2011-12 నుంచి చూసుకుంటే 2022- 24 వచ్చే నాటికి దేశంలో పేదరికం 8.5 శాతానికి పరిమితమైనట్లు నివేదిక తెలిపింది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011?12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004?05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011?12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. గ్రామీణ పేదరికం తగ్గడానికి ఎస్‌బీఐ కొన్ని కారణాలను తెలిపింది. పేదలకు ప్రభుత్వం మద్దతు తెలిపింది. అదే విధంగా డీబీటీ, ప్రభుత్వ మద్దతు ధరల్లో మార్పు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి, రైతుల ఆదాయం పెంచడం వంటి కారణాలతో గ్రామీణ పేదరికం తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వాలు కూడా పేదలకు సంక్షేమం కోసం పని చేస్తుండడం, విరివిగా రుణాలు అందిస్తుండడం కారణంగా కూడా పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వెల్లడించింది. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ నిర్వహించిన వినియోగదారు వ్యయ సర్వే తెలిపింది. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుందని పేర్కొంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలు సుభిక్షంగా మారుతున్నాయని పేర్కొంది. అలాగే నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీసుల లెక్కల ప్రకారం కుటుంబ వినియోగ ఖర్చు 2011-12తో పోలిస్తే దారిద్ర్య రేఖను గ్రామీణ ప్రాంతాల్లో రూ.447గా నిర్ణయించగా, పట్టణ ప్రాంతాల్లో రూ.579గా నిర్ణయించారు. 2004-05 మధ్య ఈ రేఖను రాష్ట్రాల వారీగా మార్చారు. 2011-12 నాటి ప్రణాళిక సంఘం ఈ విలువను రూ.860, రూ.1000 గా మార్చింది. మరో వైపు దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిందని ప్రధాని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉన్నదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశాభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు.

## గంజాయి పట్టుకున్న ఎస్.ఐ

గొల్లపెల్లి జనవరి 07 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని లొత్తునూర్ గ్రామ శివారులో ఎస్ ఐ సతీష్ గంజాయి పట్టుకున్నారు గంజాయి సరఫరా అవుతుంది అని సమాచారం అందుకున్న ఎస్ ఐ సతీష్ తన పోలీసు సిబ్బంది తో కలిసి మంగళవారం సాయంత్రం లోత్తునూర్ గ్రామ శివారులో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతని వద్ద నున్న కవరులో తనిఖీ చేయగా గంజాయి తో పట్టుబట్టాడు 270 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు జగిత్యాల కు చెందిన సాయి కుమార్ 26 చెందిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు అతనిని విచారించగా జగిత్యాల జిల్లా నుండి వివిధ ప్రాంతాలలో గంజాయి సరఫరా చేస్తున్నట్టు చెప్పారు యువకుని పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు పోలీసు సిబ్బంది రాజమౌళి , వేణు,పూర్ణ సాయి, తిరుపతి,మహేష్ లు పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించినట్టు తెలిపారు.

### నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం

## పాత్రికేయుల పై ఉంది..!

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**- కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**



జగిత్యాల జనవరి 07 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభంవార్తాపత్రికలని కోరుట్ల మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్అసోసియేషన్ ప్రజల మధ్య ఉండి అతి తక్కువ సమయంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు అధికారులకు నాయకులకు వారధిగా నిలుస్తూ ప్రజాదారణ పొందుతున్న కోరుట్ల మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాత్రికేయులు గుర్తించి తమ కథనాల ద్వారా అధికారులకు అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం వల్ల ఎన్నో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని కొనియాడారు. మునుముందు ఇలాగే ఇంకా ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు అధికారులకు,ప్రజా ప్రతినిధులకుతెలియజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, కోరుట్ల మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి,ప్రధాన కార్యదర్శి మిర్జా ముక్రం బేగ్,ఉపాధ్యక్షులు ఎండి చంద్ పాషా,మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్అసోసియేషన్ రిపోర్టర్లు,ఎండి మసియుద్దీన్, ఎండీ. సుజాయిత్ అలీ,ఎండి బషీర్,అదనాన్ షకీల్, అబ్దుల్ వాజీద్,తదితరులు పాల్గొన్నారు.

## మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**ముఖేష్ చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలి - జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవాలి**

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్ - బస్తర్ మృతుడు ముఖేష్ చంద్రకార్ కు నివాళ**

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు ముకేష్ చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం నివాళులర్పించారు. టీయుడబ్ల్యూజె-ఐ జెయూ దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి,నారాయణదాసు.అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్,రైతు సంఘం నాయకుడు,సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య,కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్తర్ లో జర్నలిస్టు ముకేశ్ చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు,హత్యలు నిరోధించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను



మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి,అశోక్,దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం,టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళులర్పించారు. ఈ సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్,జిలకర రమేష్,మొదుంపల్లి సాగర్,ఈదునూరు జైపాల్,జాపతి సంజీవ్,శ్రీనివాస్,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 7:

బుగ్గారం మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 19 లక్షల 41 వేల రూపాయల విలువ గల 78 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,31 లక్షల రూపాయల విలువగల 31 కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు,అనంతరం ఇటీవల గల్ఫ్ లో మృతి చెందిన గోపులాపూర్ గ్రామానికి చెందిన గోవిందుల రవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయినా 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రొసిడింగ్ కాపీని రవి కుటుంబానికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని,గత పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి మాకు అప్పగించడం జరిగిందని,అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఈ నెల 26 నుండి సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని,రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని,కుటుంబాన్ని వదిలి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారు ఎవరైనా అక్కడే మృతి చెందితే వారి కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ను అందించడం జరుగుతుందనీ,దానికి సంబంధించి గోపులాపూర్ గ్రామానికి చెందిన రవి కుటుంబానికి ప్రొసిడింగ్ కాపీని అందించడం జరిగిందని,గత బి.ఆర్ ఎస్ పాలకులు గల్ఫ్ లో మృతి చెందిన వారి గురించి కనీసం పట్టించుకోలేదని,కానీ మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబాలకు ఒక ధైర్యం ఇచ్చే విధంగా ఇట్టి స్కీమ్ ను అమలు చేయడం జరుగుతుందని, ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్,ఎంపీడీఓ, డిప్యుటీ తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మీసాల ప్రణయ్

గోదావరిఖని, జనవరి 07: (ప్రజా కలం ప్రతినిధి)



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ మీసాల ప్రణయ్ తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. హైదరాబాద్ లో మంగళవారం జరిగిన తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్, మీసాల ప్రణయ్ ను అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించారు. ప్రణయ్ తెలంగాణలోని వివిధ రంగాలు, వర్గాలలో మానసిక ఆరోగ్యమే లక్ష్యంగా అసోసియేషన్‌తో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం కోసం వెనుకబడిన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, అసోసియేషన్ విలువలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అన్నారు.

### సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం

## క్యాలండర్ ఆవిష్కరణ..



గోదావరిఖని, జనవరి 07: (ప్రజా కలం ప్రతినిధి)

మేడ్చల్-మల్కాజిగిరి పోచారం మున్సిపల్ కార్యాలయంలో "సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన సంవత్సర క్యాలండర్లను మున్సిపల్ చైర్మన్ బి.కొండల రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే "తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సభ్యుల గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,తెలంగాణా ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెముల యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య, మాజీ వార్డ్ సభ్యులు మన్యం, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కంచె బీరయ్య, చుక్కల నర్సయ్య,రాజ నర్సు, సత్యనారాయణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ వయోధికులు,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పట్ల తనకు ఎనలేని గౌరవం ఉందని, త్వరలో వయోధికులకు సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెములలో గ్రంథాలయం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## 43వ డివిజన్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



గోదావరిఖని, జనవరి 07 : (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నగరపాలక సంస్థ గోదావరిఖని 43వ డివిజన్ లో సీసీ రోడ్డు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వీధిలో ఎమ్మెల్యే ఆదేశాలతో 43వ డివిజన్ లో డీయూఎఫ్ఐడీసీ రూ.80 లక్షలతో సీసీ రోడ్ వేయడం జరుగుతుంది. రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కు 43వ డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ రోడ్డుకు సహకరించి వేడెల్పునకు సహకరించిన 43వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగుస్వామి, పాతపెల్లి ఎల్లయ్య, 43వ డివిసన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములు

మెట్ పల్లి ప్రతినిధి జనవరి 07(ప్రజా కలం)మాల ధారణ గావించిన మెట్ పల్లి, పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు స్వాములు మంగళవారం నాడు మాల విసర్జనకు కోసం శబరిమలకు బయలుదేరారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వాములను స్వాగనంపారు. కాగా పట్టణానికి చెందిన టిపిసిసి డెలిగేటు కల్వకుంట్ల సుజిత్ రావు నేతృత్వంలో అనేకమంది స్వాములు యాత్రగా బయలుదేరారు. యాత్రను పురస్కరించుకొని అయ్యప్ప ఆలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జనవరి 8, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




# త్రాగునీటి సరఫరా నిలిపివేత

**ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ - జనవరి 7 నుంచి జనవరి 9 వరకు నీటి సరఫరా బంద్**

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి పట్టణం,పెద్దపల్లి మండలం,శ్రీరాంపూర్ మండలం,ఓదెల మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు రోజుల పాటు త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లిలోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేసేందుకు జనవరి 7 నుంచి జనవరి 9 వరకు త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని,దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ,పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు,ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని,ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.



## రైలు పట్టాలపై మూడు నెలల పసికందు

**- రక్షించిన రైల్వే,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు**

**- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు**

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కనికరం లేని కసాయోల్లు ముక్కు పచ్చలారని మూడు నెలల పసికందును రైల్వే పట్టాల మద్యన వదిలివెళ్ళిన హృదయ విదారక ఘటన మంగళవారం పెద్దపల్లి కూనారం రైల్వే గేటు వద్ద



చోటుచేసుకుంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణం కూనారం రైల్వే గేటు వద్ద పట్టాలపై పసిగుడ్డును చూసినవారు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.చైల్డ్ హెల్ప్ లైన్ డీసీపీ కమలాకర్ ఆదేశాల మేరకు 1098 హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి,సూపర్ వైజర్ రమాదేవి,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి కనకరాజు పసికందును పట్టాలనుండి తీసి రక్షించారు.మూడు నెలల బాబుగా గుర్తించారు.హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు,సిబ్బంది,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పర్యవేక్షణలో బాబును ఆసుపత్రిలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు.మూడు నెలల బాబును పట్టాల మధ్యలో వదిలివెళ్ళిన వారిని విషయం తెలిసిన వారు శాపనార్థాలు పెట్టారు.ఇంత దుర్మార్గులు కూడా ఉంటారా అని అవాక్కవుతున్నారు.వెంటనే స్పందించి బాబును రక్షించిన అధికారులను ప్రజలు అభినందించారు.

## ఎమ్మెల్సీ లని సత్కరించిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మెన్



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి07(ప్రజా కలం)నిజామాబాద్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ తహర్ బిన్ హాందన్ ను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గార్లను ఖాజా అజీమోద్దీన్ యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం జిల్లా చైర్మన్, శాలు లుతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ లో జరగగా ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఖాజా అజీమోద్దీన్ యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం జిల్లా చైర్మన్, విజయ్ పటేల్ ఎన్ఎస్ ఈ వై జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతాంగానికి పెద్దపీట వేస్తున్నారు..

**- కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి**



హనుమకొండ జనవరి 7 ప్రజా కలం ప్రతినిధి సీఎం రేవంత్ రెడ్డి రైతాంగానికి పెద్దపీట వేస్తున్నారని హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి అన్నారు.రైతు భరోసా అమలు చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలో సీఎం, డిప్యూటీ సీఎం,వ్యవసాయ శాఖ మంత్రి,ఎమ్మెల్యే చిత్ర పటాలకు కిసాన్ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళుతుందని అన్నారు.మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఆనందం వ్యక్తం చేశారు.దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకనే పార్టీలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఈ నెల 26 నుంచి ఏడాదికి ఎకరానికి రూ.12,000,అదే విధంగా భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇవ్వనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,మండల,గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఐ, మధు

మధిర జనవరి 7( ప్రజాకాలం న్యూస్) నూతన సంవత్సరంలో మొదటిసారి మధిర పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం డిప్యూటీ సీఎంకార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను వైరా ఏసిపి రెహమాన్, మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ.మధు మరియు మధిర పట్టణ ఎస్ఐ సంధ్య, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చలికాలం రక్షణ చర్యలు తీసుకోకుంటే ప్రాణానికే ముప్పే



మంగపేట జనవరి 07 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా దట్టమైన అటవీ ప్రాంతం కావడం ఐదు మండలాల గుండా గోదావరి నది పరవళ్లు పల్లెలు పట్టణాలలో అని చూడకుండా ఏజెన్సీలో చలి పంజా విసురుతుంది ఈ ఏడాది చలి తీవ్రత పెరిగి ములుగు ఏజెన్సీలో చలి ప్రభావం తీవ్రంగా ఉంది చలి పంజాతో ప్రజలను గజగజ వనికిస్తుంది జనవరి నుంచే తన ప్రతాపాన్ని చూపెడుతోంది చలి తీవ్రత పెరుగుతుండడంతో సాయంత్రం నుంచే ప్రజలు ఇళ్లకు చేరుకోవాలని ప్రయత్నిస్తున్నారు రాత్రి వేళల్లో ప్రజలు బయటకు వెళ్లేందుకు గజ గజా వణికిపోతున్నారు. ఉదయం 9 గంట ల వరకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదు తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లే వారు స్వెటర్లు, శాలువాలు ఇతర రక్షణ దుస్తులు ధరించి వెళ్ళాలి చలి తీవ్రత పెరుగుతున్నందున తగు జాగ్రత్త చర్యలు తీసుకోకుంటే వ్యాధుల భారిన పడే అవకాశం లేక పోలేదు వ్యక్తి వ్యక్తి కి దూరం పాటించాలి ప్రతి వక్కరు మాస్క్ ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని డాక్టర్ లు హెచ్చరిస్తున్నారు రక్తపోటు, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఆస్తమా, సీఓపీడీ, హైపో థైరాయిడ్, ఎనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లు జాగ్రత్తలు పాటించాలి అసలే చైనాలో కరోనా మాదిరి హెచ్ఎంపివి వైరస్ విజృంభిస్తుంది అది మన దేశంలో ప్రవేశించింది ప్రజలు జాగ్రత్తలు పాటించాలి డిహైడ్రేషన్, రక్త ప్రసరణ తగ్గిపోవడం రక్తంలో ఎర్ర రక్త కణాలు తగ్గకుండా చలికాలంలో ఇమ్యూనిటీ పవర్ ఇచ్చే పదార్థాలు తీసుకోవాలి.

ప్రజలకు వృద్దులకు పలు సూచనలు

పిల్లలు వృద్ధులు సూర్యోదయం కంటే ముందు బయటకు రాకూడదు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు, హ్యాండ్ గ్లోవ్స్, మాస్కు, సాక్సు ధరించాలి కూల్ డ్రింక్స్ తాగకూడదు ఆహారం నీరు గోరువెచ్చగా ఉండేలా చూసుకోవాలి ఉదయం సాయంత్రం గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల చలినుంచి కొంత ఉపశమనం కలుగుతుంది గుండె జబ్బులు శ్వాస సంబంధిత దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు మార్నింగ్ వాకింగ్, జాగింగ్ మానేసి సాయంకాల సమయంలో 6 గంటల లోపు చేస్తే మంచిది ఏసీలు, కూలర్లు ఫ్యాన్ల వాడకం తగ్గించాలి మంచుకురిసే సమయంలో బయట తిరగొద్దు చర్మం పెదవులు పగుళ్లకు గురికాకుండా జాగ్రత్తలు పాటించి మాస్క్ లు ధరించి ప్రతి వ్యక్తి దూరం దూరం పాటించి ప్రభుత్వ సూచనలు తుచ తప్పకుండా పాటించాలి ఆరోగ్య సమస్యలు వస్తే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు చికిత్సలు పాటించాలి.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

**- రుణమాఫీ,బోనస్,రైతు కూలీలకు రూ.6 వేలు,**

**- కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే**

**- కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు**

**- కేటీఆర్ విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకో**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు,ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బీఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు.కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు.సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు.సన్న వడ్లకు రూ.59.20 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.ఈ -రేస్



ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటిగా ఉందన్నారు.ఒకవైపు విచారణకు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్బాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో క్వాట్ పిటిషన్ వేశారని అన్నారు. హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు.ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు.చట్టం ఎవరికి చుట్టం కాదని,చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రామ్మూర్తి,సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్,ఆశ్రాఫ్,సయ్యద్ మస్రత్,బొడ్డుపల్లి శ్రీనివాస్,కుమార్,గాజుల రాజమల్లు,సామ రాజేశ్వర్ రెడ్డి,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,శ్రీగిరి శ్రీనివాస్,అల్ల సుమన్ రెడ్డి,దుగ్యాల సంతోష్ రావు,సర్వర్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,మార్కెట్ డైరెక్టర్లు,పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**కాంగ్రెస్ సర్కార్ లో గ్రామాలకు మహర్దశ - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



సుల్తానాబాద్,07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాములను, సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా విస్తరించినట్టు చెప్పారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల,ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.నియోజకవర్గంలో తొలి దశలోనే ఇట్టి పనులను సుల్తానాబాద్ మండలంలో చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఇందులో భాగంగా రూ. 2 లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని,త్వరలోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు కోట వీణ,ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సీఈవో బొంగోని శంకర్,డిసిఓ, సహకార సంఘం పాలకవర్గం,కేడీసీసీబీ డైరెక్టర్,సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి,చిలుక సతీష్,గాజుల రాజమల్లు,మీస సత్యనారాయణ, ఇళ్ళందుల శ్రీనివాస్,తిప్పరపు సంపత్, లింగయ్య గౌడ్,రాజీ రెడ్డి,సాయి,గడ్డం అనిల్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా జంపన్న ఆధ్వర్యంలో 9 విడతలుగా ఉచిత కంటి శిబిరాలు



మంగపేట జనవరి 07(ప్రజా కలం ప్రతినిధి) ములుగు జిల్లా లో 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఇప్పటివరకు 6000 పైచిలుకు నిరుపేద ప్రజలు బీపీ షుగర్ వివిధ పరీక్షలు చేయించుకున్నారు అందులో భాగంగా 900 పైచిలుకు నిరుపేద కుటుంబాల ప్రజలకు ఒక రూపాయి ఖర్చు లేకుండా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా జంపన్న మాట్లాడుతూ ఇదే కంటి ఆపరేషన్ వివిధ హాస్పిటల్ లో నిరుపేద కుటుంబాలు చేయించుకుంటే ఒక్కొక్కరికి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు ఖర్చు వస్తుంది. అలాంటిది ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత భోజన సదుపాయంతో పాటు నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది ఇందులో భాగంగా తొమ్మిదో విడతలో 36 మంది నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించి వారితో బస్సు ప్రయాణం చేసి వారి యోగక్షేమాలు తెలుసుకొని పాటించాల్సిన జాగ్రత్తలు చెప్పి మంగళవారం ములుగు చేర్చడం జరిగింది అదేవిధంగా పెద్దలు వృద్ధులు ఆపరేషన్ చేయించుకున్న వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు కంటి సమస్యతో బాధపడుతున్న మాకు పెద్దకొడుకుల తోడుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్ చేయించిన భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు సంతోషంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని నిండు మనసుతో ఆశీర్వదించారు.

## జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ





మల్లాపూర్ జనవరి 07 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను, వారికి నిర్వహిస్తున్న రక్త పరీక్షల ల్యాబ్ ను అలాగే మందుల పంపిణీ ఇన్ పేషెంట్ సేవలు అన్ని తనిఖీ చేసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలందరినీ ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పులు చేయించాలని బిపి షుగర్ వ్యాధి గ్రస్తులకు గోళీలు సక్రమంగా అందించాలని, చిన్న పిల్లలకు టీకాలు గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు మరియు అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. తదనంతరం డాక్టర్ వాహిని ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బంది జిల్లా వైద్య అధికారిని ఘనంగా సన్మానించారు. సిహెచ్ఓ రామ్మోహన్,హెచ్ ఈఓ వేణు రావు,పిహెచ్ఎన్ ఇందిర , ప్రభావతి సూపర్వైజర్ మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 7: రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం రోజున యశ్వంతరావుపేట గ్రామంలోని హైస్కూల్లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవన్ కుమార్ గారు , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్లు భద్రత కు సహకరించాలి


ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 7 ప్రజాకలం:- వాహనదారులు రోడ్ల భద్రతకు సహకరించాలని ములుగు డిటిఓ శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రోడ్లు భద్రత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ప్రైవేట్ వెహికల్ ఆటో, టాటా మ్యాజిక్ సభ్యులందరికీ ములుగు డి టి ఓ శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబందించిన అన్ని పేపర్లు ఉండాలని, అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు గంట భగవాన్ రెడ్డి, ములుగు టాటా మ్యాజిక్ అధ్యక్షుడు పోలేని జెపాలరావు, ఆటో అధ్యక్షుడు ఎండి లారా, పులి భద్రయ్య, అధికారులు వాహనదారులు పాల్గొన్నారు.



## అనంతగిరి మండల యం.ఆర్.ఓ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- ఆర్డిఓ నీ ఆశ్రయించిన బాధితులు**

**- కుటుంబ సభ్యుల అభిప్రాయం లేకుండా ఆరు ఎకరాలు భూమి పై రిజిస్ట్రేషన్ చేసినట్టు విన్నవించుకున్న బాధితురాలు**



అనంతగిరి మండలం జనవరి 7 (ప్రజాకలం)

వారసత్వంగా ఉన్న ఆస్తిని కుటుంబ సభ్యుల అభిప్రాయం లేకుండా అక్రమంగా ఆరు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసిన అనంతగిరి యం.ఆర్.ఓ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన నెలకుర్తి ఉషారాణి ఆర్డీవో సూర్యనారాయణ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ లో ఎమ్మార్వో అత్యుత్సాహం ప్రదర్శించి నిబంధనలకు విరుద్ధంగా పట్టా జారీ చేసిందని వాపోయారు రిజిస్ట్రేషన్ కి ముందే కుటుంబ సభ్యుల అభిప్రాయం తీసుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాలని ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో చేతివాటం ప్రదర్శించిందని ఆరోపించారు దీనిపై జిల్లా కలెక్టర్ ని కూడా సంప్రదించినట్టు తెలిపారు. వారసుల అభిప్రాయం తీసుకోకుండా ఏ విధంగా మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మార్వోను సస్పెండ్ చేసి న్యాయం చేయాలని కోరారు.

## అనంతగిరి గ్రామ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



అనంతగిరి మండలం జనవరి 07(ప్రజా కలం) మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం చేశారు ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామికి మారి మలై శేష పారిసం సింహాసన పట్టుతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తీగల నరసింహారావు మాట్లాడుతూ ధనుర్మాసం ఉత్సవలను విజయవంతం చేసి ఈనెల 10వ తారీకన ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ రఘునాథ స్వామి ఆలయ ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తుల అభిష్టాలను నెరవేర్చుకొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈఓ తుమ్మల చలపతి మరియు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జనవరి 9న ఆల్ ఇండియా డిమాండ్ డే కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**- జిల్లా అధ్యక్షులు మళ్లీది నాగేశ్వరరావు**

పాలేరు జనవరి07( ప్రజా కలం న్యూస్) అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రాయల వెంకట్ నారాయణ భవనం పిండిప్రోలు గ్రామంలో పాలేరు




డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల జనరల్ ఏఐయుకేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మళ్లీ ది నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతులకు మద్దతు ధర ఇవ్వాలని. ఎం ఎస్ పి ని చట్టబద్ధం చేయాలని. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలని 200 రోజుల పని దినాలు కల్పించాలని. చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అమలు చేయాలని. అటవీ హక్కుల చట్టం 2006ను సమగ్రంగా అమలు చేయాలని. పోడు సాగుదారులందరికీ పట్టాలి ఇవ్వాలని. భూమిలేని వారికి భూమి అనార్థులకు ఆహారం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని . ఈ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని అందులో భాగంగానే జనవరి 9న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని నాగేశ్వరరావు అన్నారు. అనంతరం గోడ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు . పాలేరు డివిజన్ కార్యదర్శి మారుతి మల్లయ్య. పాలేరు డివిజన్ అధ్యక్షులు బానోతు శంకర్ అధ్యక్షతన జరిగినది. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకే మిస్ పాలే డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు. వడ్లమూడి వెంకయ్య. బండి వీరయ్య. రాయిండ్ల సుధాకర్. కత్తుల మల్లయ్య . తాత హనుమంతరావు. శ్రీ మోను. తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక నూతన ఎస్.ఐ.ని కలిసిన సిపిఎం నాయకులు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, జనవరి-6: ఎటపాక పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్.ఐ. జి అప్పలరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, సిపిఎం ఎటపాక మండలం నాయకులు పరిచయం చేసుకొన్నారు. మండలంలో శాంతిభద్రతలు నెలకొనేందుకు మా వంతు సహకారం అందిస్తామని, యువత మద్యానికి బానిసలు కాకుండా ఉండేందుకు మా వంతు కృషిని మేము చేస్తాం పోలీస్ సహకారం కూడా అవసరమని మాట్లాడిన సిపిఎం నాయకులు.

ఎస్.ఐ. ని కలిసిన వారిలో పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ కాకా అర్జున్, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఐ.వి., పార్టీ మండల నాయకులు కామ్రేడ్ సవలం రాము, కామ్రేడ్ నక్కా సూరిబాబు, పి.ఎన్.యం. నాయకులు ఆసు ప్రసాద్, గిరిజన సంఘం నాయకులు పూనెం వెంకట్రావు తదితరులు వున్నారు.



## యువ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో దోషులను శిక్షించాలి

**- తల్లాడ మండలంలో ముఖేష్ చంద్రకర్ జర్నలిస్టులు మృతికి సంతాపం..**

**- తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్..**

తల్లాడ: జనవరి 7(ప్రజా కలం న్యూస్) యువ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తల్లాడ మండలంలోని రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణరావు మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రంలో బస్తార్ జిల్లా బీజాపూర్ లో ఓ జాతీయ ఛానల్ లో యువ జర్నలిస్టుగా పనిచేస్తూ ముఖేష్ చంద్రకర్ 120 కోట్ల రోడ్ల నిర్మాణం ప్రాజెక్టులో భారీ కుంభకోణాన్ని వెలికి తీశారని కక్ష సాధింపు చర్యగా కాంట్రాక్టర్ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ అత్యంత కిరాతకంగా హతమార్చిన దోషులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండించారు పత్రికా స్వేచ్ఛను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కాపాడాలని ఈ నిరసన కార్యక్రమంలో తల్లాడ మండల రిపోర్టర్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర



అజయ్ కుమార్, మోదుగు జయరాజు, రుద్రాక్ష నరసింహ చారి, చలపతి గౌడ్, గొడ్ల బాబురావు,మెహరాజ్,శేషగిరిరావు, లాజర్,నారపోగు ప్రసాద్,నరసింహారావు,బోనాసి శ్రీనివాస రావు, ఏసు తదితరుల జర్నలిస్టులు పాల్గొన్నారు..

## జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి



మధిర జనవరి 7 (ప్రజా కలం న్యూస్)

ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు.

గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు.

మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిధులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు ఎప్డివో మంజుల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర జనవరి 7( ప్రజా కలం న్యూస్)

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు తో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్నిచెక్కులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. మధిర, నిదానపురం, అల్లి నాగారం, సిద్దినేని గూడెం, సిరిపురం ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన పదిమంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది

అనంతరం మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో మల్లు భట్టి విక్రమార్క కృషితో వేలాదిమంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు బాబు నిదానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండా వీరారెడ్డి, జాకీర్ హుస్సేన్ అల్లినగరం గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్యదేవర హనుమంతరావు పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి, రామారావు, గడ్డం ప్రశాంత్, కర్నాటి శీను, ఆవుల శీను లక్ష్మారెడ్డి మొదలవారు పాల్గొన్నారు

## అన్ని దానాలంటే కంటే రక్తదానం గొప్పది

పాలేరు జనవరి 07( ప్రజా కలం న్యూస్)

మన పాలేరు ముద్దు బిడ్డ పేద ప్రజల ఆశ జ్యోతి బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం అన్న అంటే నేను వున్నా అని పలికే మృదు స్వభావి స్నేహ శీలి మన అన్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, పుట్టినరోజు జనవరి 9 న సందర్భంగా జనవరి 8వ తారీఖున తలసేమియా వ్యాధి తో బాధ పడుతున చిన్నారుల రక్షణ కై రక్తదాన శిబిరం పాలేరు





నియోజకవర్గం నాలుగు మండలల నాయకులు మరియు కందాళ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది కావున కూసుమంచి మండల నాయకులు,కార్యకర్తలు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, అభిమానులు స్వచ్ఛంద సంస్థ వారు హాజరై రక్తదానం చేసి చిన్నారులకు ప్రాణదాతలు కాగలరని మనస్పూర్తిగా హాజరవుతారని కోరుకుంటున్నాను. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి వేముల వీరయ్య బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూసుమంచి ఒక ప్రకటనలో ఆయన అన్నారు.

## 'చందు' క్లిక్ జాతీయ ప్రత్యేకం బహుమతి...!

ఖమ్మం జనవరి 07 (ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్



షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుని నిర్వాహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## మధిర మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి



మధిర జనవరి 7( ప్రజా కలం న్యూస్) మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించడం జరిగినది . రాష్ట్రంలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అన్నింటిపై కులంకషముగా వివరించడం జరిగినది . గ్రామాలలో సందర్శించినప్పుడు గర్భిణీ స్త్రీమొదలుకొని ఆమె బంధుమిత్రుల తో సహజ కానుపు కోసం కౌన్సిలింగ్ చేయగలరు . ఒక గర్భిణీ స్త్రీ కు ప్రతి నెల పరీక్షిస్తూ నాలుగు చెకప్ వైద్యాధికారితో రెండు చెకప్ జి జి హెచ్ ఖమ్మం హాస్పిటల్లో పరీక్షించబడే విధముగా చూడవలెను. గర్భిణీ స్త్రీల రక్త శాతాన్ని బట్టి ఐరన్ మాత్రలు, విటమిన్ సి ,కాల్షియం మాత్రలు మరియు ఐరన్ సుక్రోచ్ సూదులు తీసుకునే విధంగా మొబ్లజ్ చేసి సాధారణ కానుపు అయ్యే విధముగా చూడగలరు. ఒక్కొక్క ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఒక్కొక్క సూపర్వైజర్ తీసుకొని ప్రతి ఆక్టివిటీ 100% అయ్యేలా చూడమని బోధించినారు. విధుల నిర్వహణ ,సమయపాలన పాటించి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి షుగర్ ఉన్నవారు, బి పి ఉన్నవారు, క్యాన్సర్ పేషెంట్లు , టీబి ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు ,కిడ్నీ సంబంధిత వ్యాధులుఉన్నవారు గుర్తించి వారికి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం జి జి హెచ్ పంపించవలెను అని సూచించడం జరిగింది అంతిమముగా ప్రజల ఆరోగ్యమే మెరుగుపరిచే విధంగా కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా చేయవలెనని ఆరోగ్యవంతమైన జిల్లాగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించడం జరిగినదిఈ కార్యక్రమంలో డాక్టర్ వీరబాబు గారు ,శరత్ బాబు హెచ్ ఈ ఓ ,హెల్త్ సూపర్వైజర్ నిర్మల జ్యోతి, స్టాఫ్ నర్స్ నీరజ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు రూ.3 లక్షల నష్ట పరిహారం

ప్రజాకలం ప్రతినిధి మణుగూరు జనవరి 07

తీసుకున్న రుణం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో రుణం ఇచ్చిన వ్యక్తి చెక్ బౌన్స్ తో కోర్టును ఆశ్రయించగా, పూర్వాపరాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభవు సూరి రెడ్డి ఆరు నెలల జైలు శిక్షతో పాటు మూడు లక్షల నష్ట పరిహారం విధించారు. వివరాలిలా ఉన్నాయి. 2020లో మణుగూరుకు చెందిన కంకటాల నాగ వెంకట శ్రీనివాస్ బాయి కూనవరం నకు చెందిన మొహిద్ ముత్తుజా కు రూ. 3లక్షలు రుణం ఇచ్చాడు. అందుకు గాను తీసుకున్న చెక్కును శ్రీనివాస్ బ్యాంక్ లో జమ చేయగా, బౌన్స్ అయింది. దీంతో బాధితుడు కోర్టులో కేసు దాఖలు చేయగా, సాక్షాధారాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభవు సూరి రెడ్డి మత్తుజా కి రూ. 3లక్షల జరిమానా విధించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నెల వ్యవధిలో 3 లక్షల నగదు కట్టని పక్షంలో మరో నెల కాలం జైలు శిక్షను అదనంగా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఫిర్యాదిదారుని తరుపున న్యాయవాదులు ఎస్వీ రమణారెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సీహెచ్. గురు కృష్ణ లు వాదించారు.

# ఐనవోలు జాతరను విజయవంతం చేద్దాం..

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

హనుమకొండ జనవరి 7 ప్రజా కలం ప్రతినిధి

ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయం తో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐన వోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల న్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతర లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహించిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు. వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేస్తామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ కు సిబ్బందిని కేటాయిస్తామని, చెత్త తరలింపు కోసం స్వచ్ఛ ఆటోలను సిద్ధంగా ఉంచుతామన్నారు. కుడా తరపున కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలన్నారు. మున్సిపల్ శాఖ అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జాతరకు భక్తులు ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. కుడా శాఖ ఆధ్వర్యంలో విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కూడా ఛైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు కావలసిన ఏర్పాట్లను కుడా ఆధ్వర్యంలో చేపడతామని, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సమర్పించినట్లయితే వాటిని సమకూర్చుతామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, కుడా, సంక్షేమ, విద్యుత్తు, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల గురించి వివరించారు. జాతర కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి,టెస్కాబ్ రాష్ట్ర ఛైర్మన్ రవీందర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ తిరుపతి,ఐనవోలు దేవస్థాన ఈవో నాగేశ్వర్ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఎం.ఎల్.హెచ్.పి పని తీరు మెరుగయ్యేలా తోడ్పాటు

### జనవరి చివరి వరకు ఎన్.సి.డి సర్వే పూర్తి - డి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు

### వైద్యులు ఓపి సమయంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి - వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం,ఎన్.సి.డి సర్వే,డయాగ్నొస్టిక్ హబ్,ఎం.ఎల్.హెచ్.పి పని తీరు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షణ జరగాలని, ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను రెగ్యులర్గా మానిటర్ చేయాలని అన్నారు.గర్భిణీ మహిళలకు రెగ్యులర్ గా చెక్ అప్ సకాలంలో జరగాలని,ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం కావాలని అన్నారు.జిల్లాలో ఎన్.సి.డి సర్వే బాగా జరుగుతుందని,ఇప్పటి వరకు 92 శాతం సర్వే పూర్తయిందని, జనవరి నెలాఖరు వరకు మిగిలిన సర్వే పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని,అవసరమైన వారికి మందులు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 5 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని,దీనిని 4 గంటలకు తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.పరీక్ష నమూనాలు టీ-హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు రెగ్యులర్ గా నిర్వహించాలని,ఎదుగుదలలో సమస్యలు,ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, పిల్లలకు ఉన్న సమస్యలు గుర్తించడంతో పాటు వాటికి చికిత్స అందించడం కూడా చాలా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పని చేసే మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మరింత మెరుగ్గా సేవలు అందించేలా వారికి అవసరమైన తోడ్పాటు ప్రోగ్రాం అధికారుల ద్వారా అందజేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఆసుపత్రి, సుల్తానాబాద్ ఆసుపత్రి,మంథని ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని,ఓపి సమయంలో ఆస్పత్రిలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని,ఆసుపత్రిలో వైద్యుల సమయ పాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 8న సదరం స్లాట్ బుకింగ్

### - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)


దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 8న బుదవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు,తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని,సదరం క్యాంప్ జనవరి 9న,జనవరి 23న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో,జనవరి 17న,జనవరి 30న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు,మానసిక అంగ వైకల్యం,బుద్ది మాన్యం ఉన్న వారు జనవరి 9న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు,దృష్టి లోపం,వినికిడి లోపం ఉన్నవారు జనవరి 23న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు,మానసిక అంగ వైకల్యం,బుద్ది మాన్యం ఉన్న వారు జనవరి 17న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు,దృష్టి లోపం,వినికిడి లోపం ఉన్నవారు జనవరి 30న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

దివ్యాంగులు జనవరి 8న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని,స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ,ఆధార్ కార్డు జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు.కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ ద్వారా వస్తాయని,అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

## అగ్ని బాధిత కొండ రెడ్డి కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు

# ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక. జనవరి 7 ఎటపాక మండలంలోని శ్రీనగర్ కాలనీ దమ్మక్కపేట కు చెందిన కొండారెడ్డి సూట్రు వెంకట రామారావు నివాసం అగ్ని ప్రమాదానికి గురై ఒకటవ తేదీన కాలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేని కారణంగా ఇంటి సామాగ్రి తో పాటు వంట సామాగ్రి బట్టలు విలువైన వస్తువులు మొత్తంగా నాలుగు లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. మంగళవారం కుటుంబాన్ని ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ సందర్శించి 20వేల రూపాయల విలువచేసే ఇనుప పైపులను సిమెంట్ రేకులను అందజేయడం జరిగింది. ఘటన జరిగిన రోజు 5000 రూపాయలు కూడా ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ సేవలను కొనియాడితూ మండల వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా జామాల్ ఖాన్ ప్రభుత్వం కంటే ముందుగానే స్పందించి బాధ్యత కుటుంబాలకు




సహాయ సహకారాలు అందించడంలో ముందున్నారని ఆయన సేవలో మరింత ప్రజలకు ఉపయోగపడేలా మునుముందుకు కొనసాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానికులు బాధిత కుటుంబీకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపినారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు కనితి మధు, నల్లజాల మధు .. మండలాధ్యక్షులు పొట్టి రమేష్, సోడి నాగమణి, ఎస్కే రసూల్, రాచూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

### ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి

### వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..

### మితిమీరిన వేగం ప్రమాదకరం - మీపై ఆధారపడ్డ మీ కుటుంబాలను గుర్తుంచుకోవాలి

### వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7( ప్రజా కలం న్యూస్ ):

వైరా రవాణా శాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై వగాహన కార్యక్రమం యూనిట్ కార్యాలయం, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మంగళవారం కార్యాలయంనకు వచ్చిన లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , మాట్లాడుతూ.. ట్రాన్స్పోర్ట్ వాహనాల ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. "నన్ను ధరించు - నిన్ను




రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకో వచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు.. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.. అదేవిధంగా..18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షహోర్హులు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ బడే సాయిబ్, ప్రసాద్, కృష్ణారావు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో బహుమతులు ప్రధానం చేసిన ఎస్సై విజయలక్ష్మి మరియు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 07:భద్రాచలంలోని స్థానిక ఏ ఎస్ ఆర్ కాలనీలో, జిమ్ కోచ్ రవి అండ్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలకు భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి ని ముఖ్య అతిధిగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను గౌరవ అతిథులుగా ఆహ్వానించారు. ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పాల్గొనగా వీరిలో ఫస్ట్,సెకండ్, థర్డ్, ప్రైజులను న్యాయ నిర్ణేతలు డిక్లేర్ చేసి వారికి వచ్చిన అతిధుల చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మిగిలిన వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది మన తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమైన పండుగని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో ఈ పండగ వాతావరణం ఎక్కువగా కనిపిస్తుందని, సంక్రాంతి అనగానే ముందు గుర్తు వచ్చేది , అందమైన రంగవల్లికలు, గాలిపటాలు ఎగరవేయడం, అంతేకాకుండా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కోలాహలం, సాంప్రదాయమైన వస్త్రాలతో, ఆనందకరమైన నృత్యాలతో పల్లె సీమలన్నీ సంతోషంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, గుగులోతు శోభన్ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) మరియు పూర్ణ, కృష్ణ, జిమ్ కోచ్ రవి అండ్ టీం సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# ఆసుపత్రి మరమ్మత్తు పనులు పట్ల సంతృప్తి

### - మంథని ప్రభుత్వ ఆసుపత్రి,రామగిరి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మంథని,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతి పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆసుపత్రిలోని చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిని పరిశీలించారు.ఆసుపత్రి మరమ్మత్తు పనుల కోసం కలెక్టరేట్ నిధుల నుంచి ఆసుపత్రికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు.ఆ నిధులను వినియోగిస్తూ జిల్లా ఆసుపత్రిలో 3 వార్డులలో మరమ్మత్తు పనులు చేపట్టగా 2 వార్డులలో పనులు పూర్తి అయ్యాయని,3వ వార్డులో పెయింటింగ్ పని జరుగుతుందని,5 రోజులలో ఆ పనులు సైతం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.అనంతరం రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించిన కలెక్టర్,ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రతిరోజు ఎంతమంది లేబర్ వస్తున్నారు,గ్రామాలలోని నర్సరీలలో బ్యాక్ ఫీలింగ్ ఎంతవరకు పూర్తయింది,ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి సంబంధిత అంశాలను ఆరా తీసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి,రామగిరి ఎంపీడీవో శైలజా రాణి,సువరెండెంట్ ఉమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- నర్సింగి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జనవరి 07, (ప్రజా కలం)



ప్రజా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం నర్సింగి మున్సిపాలిటీ పరిధిలో 5కోట్ల 60 లక్షలతో మున్సిపాలిటీ సాధారణ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేశారు.మంచిరేవుల లోని ఇంద్రమ్మ కాలనీ లో రూ.1 కోటి తో యూ జి డి,వీడీసీసీ రోడ్,మంచిరేవుల లోని ఇంద్రమ్మ కాలనీ లో రూ.30 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి ,మంచిరేవులలో రూ.30లక్షలతో రోడ్డు బి జె ఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ,మంచిరేవుల లో రూ.30లక్షలతో అంబేత్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ,నర్సింగ్ లోని బాలాజీ నగర్ లో రూ 2 కోట్లతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం, నిసార్. హెూటల్ వద్ద వీడీసీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ 15 లక్షలు మంచిరేవుల లోని 10వ వార్డ్ లో స్మశాన వాటిక అబివృద్ధి కొరకు రూ. 1 కోటి ,సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి వై ఎస్ ఆర్ విగ్రహం వరకు డివైడర్ నిర్మాణ పనులకు రూ. 40 లక్షలు, గండిపేట్ సర్కిల్ నుండి హెచ్డిఎఫ్సి బ్యాంక్ వరకు వీధి దీపాల కొరకు రూ. 15 లక్షల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కమిషనర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతితో తెలంగాణ గ్రామాల అభివృద్ధి దేశానికి ఆదర్శం

- కడ్తాల్ పంచాయతికి బీహార్ బ్లాక్ ప్రతినిధుల,అధికారుల అభినందన
- కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్, జనవరి 07, (ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆరోగ్యకరంగా మారాయని బీహార్ బ్లాక్ ప్రజా ప్రతినిధులు, అధికారులుఅన్నారు. రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థలో నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఎన్ఐఆర్డిపిఆర్ రిసోర్స్ పర్సన్ కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బీహార్ బ్లాక్ స్థాయి ప్రజాప్రతినిధులు,అధికారులతో రాజేంద్రనగర్ లో సమావేశమై గత పాలకవర్గంలో పల్లే ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం నిర్మాణాలు, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు మొదలగు అంశాలను వివరించారు.గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో అందరితో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నందునే అభివృద్ధిలో ముందున్నామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా ప్రత్యుష్ణ పట్నాయక్ , అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రోగ్రాం మేనేజర్ అరుణ్ రాజ్, బీహార్ బ్లాక్ ప్రతినిధులు పాట్నా నుండి జయా మాలా,దీపక్ జీ,శంకర్ మండాల్ జీ,రాజీవ్ కుమార్, బీహార్ నుండి కార్యక్రమ కో ఆర్డినేటర్ శంకర్ కుమార్ మండల్,దీపక్ కుమార్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ మున్సిపల్ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

## 8వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్



మహేశ్వరం, జనవరి 07, (ప్రజా కలం)

తుక్కుగూడ మున్సిపల్ అభివృద్ధికి కలిసి పని చేద్దాం అని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో 8వ వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ వారితోపాటు 8వ వార్డ్ కౌన్సిలర్ బాకీ విలాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్నిరంగాలలో అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ అని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేక ఇబ్బంది పడుతున్న మహిళా జాగృతి ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

## ఇంత జరుగుతున్న పట్టించుకోని జాగృతి కళాశాల యజమాన్యం

## మహిళా జాగృతి ఇంటర్ డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి

## బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్

మహేశ్వరం, జనవరి 07, (ప్రజా కలం)



బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లో మహిళా జాగృతి ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ఈ సందర్భంగా బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునావత్ దేవేందర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు తమ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక గత మూడు నెలల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు కళాశాల యజమాన్యా దృష్టికి తీసుకెళ్లిన కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు ఎలాంటి సమాధానం చెప్పలేకపోతున్నారు. గత సెమిస్టర్ లో బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని మహేశ్వర మండల కేంద్రం చుట్టుపక్కల నుండి వచ్చే విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ తీసుకున్నందుకు బాధపడుతున్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కళాశాల యజమాన్యం సమస్యలు పరిష్కరించాని చో విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులతో విద్యార్థి సంఘాలతో కళాశాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అన్నారు. విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న కళాశాల యజమాన్యం పై సుమోటోగా కేసు నమోదు చేయవలసిందిగా పోలీస్ శాఖ వారిని కోరుకుంటున్నామని అన్నారు.

# దళిత హెడ్మాస్టర్ రాములు పై దాడి చెసిన నిందితులను అరెస్టు చేయండి

## రాచకొండ సిపికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం

మహేశ్వరం, జనవరి 07, (ప్రజా కలం)




మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చెసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాచకొండ పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడి పై మంగళవారంనాడు తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో విచారణ జరిపారు.దాడికి గురైన ప్రధానోపాధ్యాయులు రాములు ను దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య రాచకొండ కమిషనర్ సుధీర్ కు ఫొన్ చెసి దళిత ప్రధానొపాధ్యాయుడు రాములు పై దాడి చెసిన నిందితులు ఎంతటి వారైన తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. నిందితులను అరెస్ట్ చెస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంటనె స్పందించి మహేశ్వరం ఎసిపి లక్ష్మికాంత రెడ్డికి ఫొన్ చెసి నిందితులను అరెస్ట్ చేయాలని అదేశించారు.అయ్యప్ప స్వాముల ముసుగులో జరిగిన దాడి అని పలువురు ఉపాధ్యాయులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. లెక్కలు అడిగిన సందర్భంలో అందరి పిల్లలను అడిగినట్లె మాల వెసుకున్న విద్యార్థి ని అడుగుతున్న సమయంలో విద్యార్థి ని లేపె క్రమంలో మొకాలు విపుకు తాకినదని కావాలని ఉద్దేశ్య పూర్వకంగా తాకించలేదని వివరించారు. మూకుమ్మడి గా దాడి చెసి కొట్టి బట్టలు చింపెసి అవమానపర్చారి హత్యాయత్నం చేధారని ఉపాధ్యాయులు అవేదన వ్యక్తం చేశ-ారు. నిందితుల పై కఠిన చర్యలు తీసుకొవాలని వివిధ ఉపాధ్యాయ, దళిత సంఘాలు డిమాండ్ చెశాయి. మతం ముసుగులో దాడికి పాల్పడ్డ విహెచ్ పి,భజరంగదళ్ దుండగులను కఠినంగా శిక్షించాలని యుటిఫ్ జిల్లా నాయకులు గొపాల్ నాయక్,బిటిఎఫ్ నాయకులు యాదయ్య,బిటిఎ నాయకులు చైతన్య ,డిబిఎఫ్ నాయకులు పి.శంకర్,పులి కల్పన ,పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ లక్ష్మణ్ లు విన్నవించారు. పాఠశాలలో మతపరమైన కార్యకాలపాలు చెపట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


**దాడి సిగ్గుచెటు ..ప్రతిఘటించండి.**

మతం ముసుగులో ఉపాధ్యాయుల పై దాడులు చెయడం సిగ్గుచెటని ఇటువంటి దాడులను సహించెది లేదని దాడులను ప్రతిఘటించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అంబేద్కర్ అందించిన ప్రశ్నించె తత్వాన్ని అలవర్చుకొవాలన్నారు.విద్యా బుద్దులు నేర్పె ఉపాధ్యాయులకే భద్రత కరువవ్వడం తగదన్నారు.ముఖ్యమంత్రి, డిజిపిల దృష్టి కి తీసుక వెళ్ళుతమని దైర్యం గా వుండాలని ప్రధానోపాధ్యాయుడు రాములుకు మనొదైర్యం కల్పించారు.కమిషన్ అండగా వుంటదని హమి ఇచ్చారు.

# పర్యావరణ సమతుల్యత ఉండేలా ఫోర్త్ సిటీ

- భవిష్యత్ అవసరాల కోసం పెద్ద రోడ్లు, మెట్రోరైలు
- మహానగరంలో గ్రీన్ ఫార్మా, అంతర్జాతీయ సంస్థలు
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 07, (ప్రజా కలం)



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి మహేశ్వరం, కందుకూరు మండలాలను తీసుకుపోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. నాల్గో పట్టణం మహానగరంగా అభివృద్ధి చెంది ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్, అంతర్జాతీయ సంస్థలు కొలువు తీరనున్నాయని కేఎల్ఆర్ అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో తెలిపారు. విపక్షాలు ఆరోపణలు చేస్తున్నట్లు డ్రగ్ తయారీ కాకుండా ప్యాకింగ్, ట్రాన్స్ ఫోర్ట్, అడ్మిన్ స్ట్రేషన్ కార్యాలయాలు మాత్రమే ఉంటాయన్నారు.

పర్యావరణహితమైన సంస్థలు, నిర్మాణాలు ఉండేలా తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కిచ్చెన్నగారు చెప్పారు.320 ఫీట్ల రోడ్డుతో ఈ ప్రాంత రైతుల భూములకు భారీగా విలువ పెరిగి అన్నదాతలు లాభపడతారని లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు.నిపుణుల మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపుదిద్దుకునే ఫోర్త్ సిటీలో ఆధునీక విద్య, వైద్యం పక్క దేశాలకు సైతం చికిత్సలు అందించే స్థాయికి తీసుకొస్తామన్నారు.మన ప్రాంత యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి స్థానిక కంపెనీల్లోనే భారీ వేతనలు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి గారు స్కిల్ యూనివర్శిటీకి రూపకల్పన చేశారని కే ఎల్ ఆర్ గుర్తు చేశారు.భూములు కోల్పోయే రైతులకు అన్ని విధాల న్యాయం, స్థలాలు ఇచ్చి మంచి ప్రతిఫలం వచ్చేలా చూస్తామని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.

## బిఆర్ఎస్ నేత వెంకట్ లాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ జనవరి 06, (ప్రజా కలం న్యూస్ ): తల్లాడ మండల బిఆర్ఎస్ నేత,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్ కు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు,తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు లు సంయుక్తంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడు దుగ్గిదేవర వెంకటలాల్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మండల ప్రజలకు తన విశేష సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వెంకట్ లాల్ మాట్లాడుతూ నాకు జన్మదిన అభినందనలు తెలియజేసిన మా ప్రియతమ నేత,సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు,మాజీ తల్లాడ మండల ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


### రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.



ఖమ్మం జనవరి 07 (ప్రజా కలం న్యూస్)ఖమ్మం నగరంలోని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు మంగళవారం సంబరాలు నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల.నాగేశ్వర్ రావు,రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాల కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.రైతు రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా వంటి కార్యక్రమాలకి మద్దతు ఇస్తూ మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఆదాయ మార్గాలు కుంటుపడినా, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తున్న శుభ సందర్భంగా రైతులు ఆనందంగా ఉండాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కోరారు.

## తెలంగాణ జెన్కోలో కెమిస్ట్ (టెక్నికల్ ఏఈ)గా ఉద్యోగం సాధించిన కోటమర్తి వాసి

### - పేదరికం చదువుకు ఆటంకం కాదని నిరూపించిన పేద విద్యార్థి



అడ్డగూడూరు జనవరి 7( ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన మందుల రామచంద్రయ్య, పుల్లమ్మ(కి.శే)లి కుమారుడు మందుల నరేష్, చదువంటేనే తెలియని నిరక్షరాస్య కుటుంబంలో జన్మించాడు.నరేష్ పాఠశాల స్థాయి నుండి చదువుల్లో చురుకుగా ఉండేవాడు.10వ తరగతి వరకు కోటమర్తి లోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యానభ్యశించాడు, ఆ తర్వాత తిరుమలగిరిలో ఇంటర్మీడియట్, డిగ్రీని హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ సైఫాబాద్ సైన్స్ కాలేజీ లో పూర్తి చేసాడు. విద్యా అంటేనే తెలియని కుటుంబం నుండివచ్చిన కూడా ఎంతో శ్రమపడి అహర్నిశలు కష్టపడి భారతదేశంలోనే ఉన్నత విద్యానంధించే గొప్పవాటిలో ఒకటైన ఐఐటి ముంబై లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాను కెమిస్ట్రీలో పొందాడు. విదేశాలలో పి. హెచ్.డి.అవకాశము వచ్చిన కూడా తల్లితండ్రుల కోసం వదులుకొని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లి అనారోగ్యకారణవల్ల ప్రైవేట్ స్కూల్లలో, కాలేజీలలో జాబ్ చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి కార్పొరేట్ కాలేజీ లో సం.30 లక్షలు సంపాదించేస్తాయికి వచ్చాడు.కుటుంబానికి అండగా ఉంటూనె తల్లితండ్రుల కోరిక మేరకు గవర్నమెంట్ జాబ్ కోసం చదివి నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించి టీజీ జెన్కో లో కెమిస్ట్ విభాగంలో టెక్నికల్ ఏఈ గా ఎంపికయ్యి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచినాడు. ఈ సందర్భంగా నరేష్ కుటుంబ సభ్యులకు తన ఉన్నత స్థాయికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు, గ్రామప్రజలు ఆనందంతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ లక్ష్మి నరసింహ స్ఫూర్తి అండర్ డిస్టిక్ 320 సి

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### దాతర్ పల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### గ్రామీణ ప్రాంత ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి

### తీగల రాము గౌడ్ బత్తిని రాజు గౌడ్



యాదగిరిగుట్ట, జనవరి 7 ( ప్రజా కలం ప్రతినిధి) యాదగిరిగుట్ట మండలం లోని దాతర్ పల్లి గ్రామంలో మంగళవారం రోజు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తీగల రాము గౌడ్, జనరల్ సెక్రటరీ బత్తిని రాజు గౌడ్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్ఫూర్తి లయన్స్ క్లబ్ వారి ఉచితమెగా వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయాల్సిన వారిని గుర్తించారు, 165 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,40 మందికి కంటి శాస్త్ర చికిత్స చేయనున్నారు, అలాగే 70 మందికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వనున్నారు,225 మందికి జనరల్ చెకప్, 85 మందికి దంత వైద్య పరీక్షలు, 105 మందికి పెయిన్ రిలీఫ్ పరీక్షలు, ఆర్బిహెచ్ 95 మందికి పరీక్షలు నిర్వహించారు,40 మంది పేషెంట్లకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయనున్న లయన్స్ క్లబ్ వారు, ఈ కార్యక్రమానికి లయన్ క్లబ్ చీఫ్ గెస్ట్ వి కృష్ణ ప్రసాద్, యాదగిరిగుట్ట సిఐ రమేష్, దాతర్ పల్లి గ్రామ శివాలయం చైర్మన్ బత్తని కృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి అనురాధ, సాయి కుమార్ గౌడ్ జీడి సంపత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## భారతీయ సాంస్కృతిక వారసత్వ క్రీడ చదరంగం పట్ల మక్కువ పెంచాలి

### పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్.

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 07(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ మండల చేస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ కే యం.సూరజ్ బాన్సింగ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల చెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోక్కిస



దేవేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా జూపాక ఉమామహేశ్వర్,ఉపాధ్యక్షులుగా కోటసదయ్య,చింతల దేవామణి,సంయుక్త కార్యదర్శిగా మెట్టు శ్రీకాంత్,మెట్టు శ్రీలేఖ,కోశాధికారిగా గాదర్ల లావణ్య,కార్యవర్గ సభ్యులుగా కల్వల అర్చన,డముక స్వాతి,గోపతి జోష్నా దేవి,తాటికంటి కావ్య,గుర్రం దివాకర్ గౌడ్,పొట్టాల కావ్య,భూషణవేన శ్రావణి లు ఏకంగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి,పరిసర ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు,ఆసక్తి గల యువతకు ఏకాగ్రతతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో మన భారతీయ సాంస్కృతిక వారసత్వ క్రీడ చదరంగం పట్ల మక్కువ పెంచడానికి ఈ కార్యవర్గం పనిచేస్తుందని ఆసక్తి గల విద్యార్తిని,విద్యార్థులు,యువత ముందుకు వచ్చి త్వరలో మేము ఏర్పాటు చేయబోయే శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.అనంతరం వేద వ్యాస పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక మెలకువలు నేర్పి ప్రోత్సాహక పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.ఈ పోటీల్లో జాలిగం వివేక్,చల్ల కళ్యాణ్,ఉయ్యాల జస్వంత్,కొలగాని మనిద్వీప్,జనగామ రోహన్ లు విజేతలుగా నిలిచారు.



## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం. నాగభూషణం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ కు చెందిన డా. పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా. పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీలో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా డా. పెండెం. నాగభూషణం మాట్లాడుతూ...నియామక పత్రం అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు, సామల వెంకటేశం, ఒడిచేర్ల మారుతి, వల్లకాటి శ్రీను, విష్ణు, గోవర్ధన్, ఆంజనేయులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జనవరి 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన పనులను చేపట్టి మార్చి లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,పాఠశాలల మరమ్మతు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు,రెసిడెన్షియల్ పాఠశాలల,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ పనులకు సంబంధించి టెండర్ చేపట్టి జనవరి 20 లోపు పనులు ప్రారంభించాలని,అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ మార్చిలోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కాల్వశ్రీరాంపూర్,జనవరి 07:(ప్రజాకలం ప్రతినిధి)మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి,ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులను ఎస్సీ కాలనీ పాఠశాల సిబ్బంది,ఎంఈఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్.ఎం.సునీత,పిల్లలు,వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఈర్ల సమ్మయ్య,ఎడ్ల విజయలక్ష్మి,కర్ర సమతలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న,మాధవి, చెన్నూరి భారతి,శైలజలు,తూండ్ల అరుణ కిరణ్ లు పూలమాలలు, శాలువాలు, మేమంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్,జెడ్పి హెచ్ఎస్ కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూతపడే స్థితిలో ఉన్న ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలను ఈర్ల సమ్మయ్య దాతల సహకారంతో పాటు తన సొంత డబ్బులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి,అన్ని విధాల పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు.ఎస్సీ కాలనీ పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేయడమే కాకుండా 11 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఈర్ల సమ్మయ్యను వారు అభినందించారు.ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా మిగతా ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల్ని జిల్లా,రాష్ట్రస్థాయి పోటీలకు పంపించి ప్రధాన స్థానంలో నిలిచేలా చేశారని ఈ సందర్భంగా వారు ఈర్ల సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు.అలాగే విజయలక్ష్మి,సమతలు పాఠశాల పిల్లల్ని తమ కన్నబిడ్డల్లాగా చూసుకు నేవారని,వారికి చక్కటి విద్యను అందించారని అన్నారు.పాఠశాల పిల్లలు చేసిన నృత్యాలు పలువురుని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం సునీత,ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోయల్కర్ స్వప్న,సన్మాన గ్రహీతలు ఈర్ల సమ్మయ్య,ఎడ్ల విజయలక్ష్మి,కర్ర సమత, ఉపాధ్యాయినులు మాధవి, భారతి, శైలజ,తూండ్ల అరుణ కిరణ్, తల్లిదండ్రులు,పిల్లలు,గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్ - రిమాండ్ కు తరలింపు

వలిగొండ జనవరి 7 ప్రజాకలం:ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని అక్రమంగా తరలిస్తు పోలీసులకు చిక్కకుండా పారిపోయిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తరలించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులల్లో ఇద్దరు పోలీసుల తనిఖీల్లో రామన్నపేటలో పట్టుకొని రిమాండ్ తరలించగా,ఇదే కేసులో తప్పించుకు తిరిగుతున్న ఇద్దరు వ్యక్తులల్లో ఒక్కడైన దుర్గా ప్రసాద్ ను మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని అతని ఇంటి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. తప్పించుకున్న తిరిగుతున్న సాయి కుమార్ కోసం పోలీసులు వెతుకుతున్నట్లుగా తెలిపారు.గంజాయి అక్రమ తరలింపులో ముగ్గురు వ్యక్తులకు వలిగొండ మండల వాసులు కావడంతో గంజాయి కేసును పోలీసులు సీరియస్ తీసుకొని గంజాయి తరలింపు మూలాలా ప్రత్యేక దృష్టి సారించి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని,



గంజాయిని అక్రమంగా రవాణాకు పాల్పడిన, గంజాయి అమ్మకాలు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నోటీసు నం. NED/E-33& E-GS-05/2024-25 తేది: 03-01-2025 PUB/0015

దిగువ ఇ-టెండర్ల కొరకు www.ireps.gov.in వద్ద ఆఫర్లు కోరబడుచున్నవి.

క్ర.సం. 1, టెండర్ నెం.: NED/E-33/2024-25, పని పేరు: 1) PBN, HNL, WHM మరియు ADB వద్ద ALOW పోస్టెడ్ కొరకు అప్రోచ్ రోడ్ మరియు కాంపౌండ్ వాల్‌తో ఆఫీస్, స్టోర్ (5mX4m), మెటీరియల్ షెడ్ (10mX5m) మరియు టాయిలెట్స్ ఏర్పాటు మరియు విద్యుత్ ఏర్పాట్లు, 2) కాంపౌండ్ వాల్ మరియు అప్రోచ్ రోడ్‌తో సహా Dy.CE/GS కొరకు CPM, TYPE-V క్వార్టర్ కొరకు బంగ్లా ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు. 3) నాందేడ్ మరియు DOC వద్ద ఇంజినీరింగ్ సూపర్‌వైజర్స్ కొరకు 04 కొత్త టైప్-IV క్వార్టర్స్ ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు. సుమారు వ్యయం: రూ. 26,99,135/- బిడ్ సెక్యూరిటీ : రూ. 54,000/- ఆఫరు చెల్లుబాటు: 60 రోజులు, పూర్తిచేయు కాలం: 12 నెలలు. లభ్యత: నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద www.ireps.gov.in ముగింపు తేది మరియు సమయం: 27-01-2025న 15.00 గం.

క్ర.సం. 2, టెండర్ నెం.: NED/E-GS-05/2024-25, పని పేరు: J-AWB సెక్షన్‌లో బద్నాపూర్-కర్మాడ్ స్టేషన్స్ (19.47 కి.మీ) మధ్య GEVRAI వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రెండు లూప్‌లైన్స్) కొత్త క్రాసింగ్ స్టేషన్- విద్యుత్ ఏర్పాట్లు. సుమారు వ్యయం: రూ. 42,51,600/- బిడ్ సెక్యూరిటీ: రూ. 85,000/- ఆఫరు చెల్లుబాటు: 60 రోజులు, పూర్తిచేయు కాలం: 12 నెలలు. లభ్యత: నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద www.ireps.gov.in. ముగింపు తేది మరియు సమయం: 27-01-2025న 15.00 గం.

టెండరు డాక్యుమెంట్, అర్హతా ప్రమాణాల వివ రాలు, ప్రత్యేక నిబంధనలు మొ. వాటి కొరకు పైన తెలిపిన మా వెబ్‌సైట్ రిఫర్ చేయండి. ఆఫరు దాఖలు చేయుటకు ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా సవరణ ప్రచురితమయ్యిందా అని చూడవలసిందిగా సూచించడమైనది.

A0022 డివిజినల్ రైల్వే మేనేజర్ (Elec) నాందేడ్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి



## జానకిపురం గ్రామంలో నూతన పంచారు షాపు ప్రారంభం- ప్రారంభించిన గ్రామ పెద్దలు

అడ్డగూడూర్ జనవరి 7 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో చింత పరశురాములు తండ్రి వీరయ్య నూతన పంచార షాపును ఏర్పాటు చేయడం జరిగింది పరశురాములు చిన్నతనంలోనే పోలియో మహమ్మారికి గురై ఒక కాలును కోల్పోయాడు చిన్నతనంలోనే తల్లి ని కోల్పోయి అనేక ఇబ్బందులతో జీవనం సాగుతున్నట్లు తెలిపాడు ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేలు తనకు స్వయం ఉపాధి కల్పించాలని ఇట్టి కార్యక్రమం ద్వారా తెలియజేశారు గ్రామ పెద్దలను సహకారంతో పంచారు షాపు ప్రారంభించినట్లు తెలిపాడు దీనికి గ్రామ ప్రజల సహకారం ఉండాలని రాజకీయ నాయకుల తోడ్పాటు ఉండాలని పరశురాములు అన్నారు తనకు ఆర్థిక సాయం అందించినట్లయితే పంచారు షాప్ కు సంబంధించిన నూతన పనిముట్లు తెచ్చుకోగలను అని తెలిపారు.



## క్రీడ రంగంతో పాటు.. చదువులో కూడా విజేతలుగా నిలచాలి: ఎస్ఎఫ్ఐ

ఉరవకొండ జనవరి 7 (ప్రజాకలం ప్రతినిధి):

ఉరవకొండ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా నిర్ణయించినట్టు వంటి ఉరవకొండ పట్టణంలో జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో (సెంట్రల్) విద్యార్థులకు కోకో పోటీలు నిర్వహించారు పోటాపోటీగా ఆడి చివరికి విజయం సాందించిన విద్యార్థులు ఈ కోకో పోటీలు విజేతలుగా నిలిచారు గెలిచిన విజేతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శి నందు,హరూన్ రషీద్, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు రాజేశ్వరి,PT మారుతీ చేతుల మీదుగా బహుమతి అందజేశారు విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని క్రీడల్లో చదువుల్లో పోరాటాల్లో భాగస్వాములుగా అయ్యి దేశ దేశ నిర్మాతలుగా ఎదగాలని ఎస్ఎఫ్ఐ కృషి చేస్తున్నామని అన్నారు ఎస్ఎఫ్ఐ కార్యక్రమంలో నాయకులు వ ల,వంశీ, రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి...

### - తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు

ఎల్లారెడ్డి జనవరి 07 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి డిక్లరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బిజెపి



ఓబీసీ మోర్చా నేతలు ఎల్లారెడ్డి తహసిల్దార్ మహేందర్ కుమార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు. కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు, స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 43 శాతానికి పెంచాలాన్నారు. దీనివల్ల బీసీలకు రాజకీయపరంగా ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, బిజెపి జిల్లా నాయకులు మర్రి బాలకిషన్, బిజెపి మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కుచులకంటి శంకర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు శివ, బీజేవైమ్ మండల జనరల్ సెక్రటరి గణేష్, ఐటీ సెల్ గజనంద్, రమేష్ ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం..

### - 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..

### - ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్లారెడ్డి జనవరి 07 ప్రజా కలం ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. బి ఆర్ ఎస్ పాలనలో రైతులకు ఎంతో అన్యాయం చేసారని, గత బి ఆర్ ఎస్ పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ అని విడతల వారిగా అరకోర చేసిన మాఫీ రైతులకు వడ్డీకి సరిపోలేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. సన్నారకం వడ్లకు బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ



మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల వరకు కరెంట్ ఫ్రీ, రైతులకు రైతు బంధు 12000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంద న్నారు.

భూమి లేని రైతులకు కూడా ఏడాదికి 12000 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సాగు చేయని భూములకు, రాళ్లు, రప్పలకి , బడా భూస్వాములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతు బంధు ఇచ్చి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసారని అన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ కేసు లో కోట్లాది రూపాయల నిధులను పక్కదారి పట్టించారని విమర్శించారు. ఈ కేసు విషయంలో ప్రజల దృష్టి మళ్లించడానికి బి ఆర్ ఎస్ నాటకాలు ఆడుతుందని, మళ్లీ రైతులను, ప్రజలను మోసం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపుతుందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు, నూతన ఇందిరమ్మ ఇల్లు, రైతు బంధు ఇస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయటం సరికాదని తెలిపారు.

ఏ గ్రామంలో ఆయన గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహౌ ఇందిరమ్మ ఇళ్లు కనిపిస్తున్నాయి అని మీ డబుల్ బెడ్ లు ఎన్ని ఇచ్చారో బీఆర్ఎస్ స్నేహితులు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సర కాలం మాత్రమే అయింది అని ఇంకా 4 సంవత్సరాలు కాలం ఉంది ఇంకా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరిచింది అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టింది అని తెలిపారు.హౌ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అత్యధికహౌఎల్ ఓ సి లు, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు సామెల్, ఉష గౌడ్, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ లు సుఖేందర్ రెడ్డి, నాగం గోపి కృష్ణ, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, మండల మైనార్టీ అధ్యక్షుడు గఫర్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, తిరుపతి, సంజీవ్ రెడ్డి,ముజీబ్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## గౌతమ్ నగర్ గేటు వద్ద 30 కోట్లతో ఆర్ యు బి నిర్మాణానికి సిద్ధం

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్

మల్కాజిగిరి,జనవరి07, (ప్రజా కలం ప్రతినిధి)

గౌతమ్ నగర్ ప్రజలకు,ఇతర వాహనదారులకు దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేటు అవస్థలు తీరని ఉన్నాయి. రూ 30 కోట్ల రూపాయల వ్యయంతో గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి వివిధ శాఖల



అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించామని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి,జలమండలి మరియు ప్రాజెక్టు అలాగే విద్యుత్ వివిధ శాఖల అధికారులతో ఆయన ఆర్ యు బి పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 30 కోట్ల రూపాయల వ్యాయామంతో గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి సర్వం ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి అని తెలిపారు.అలాగే మల్కాజిగిరి నియోజకవర్గంలోని వాజ్పేయి నగర్ ఆర్ యు బి నిర్మాణం అల్వాల్,మచ్చ బొల్లారం తదితర ప్రాంతాలలో సుమారు 5 ఆర్ యు బి ల నిర్మాణానికి చర్చలు జరిపామని తెలిపారు. త్వరలో ఈ పనులు ప్రారంభించాలని వివిధ శాఖల అధికారులకు ఆయన సూచించారు.సమన్వయంతో పనిచేసి ఆర్ యు బి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,రైల్వే అధికారులు సీనియర్ డి ఈ ఎన్ జగదీష్,ప్రసాద్ ప్రాజెక్టు అధికారులు సుదర్శన్ జిహెచ్ఎంసి అధికారులు ఈ లక్ష్మణ్,డిఇ లౌక్య,ఏ ఈ దివ్య జ్యోతి అలాగే జలమండలి జిఎం సునీల్,ఏ ఈ నవీన్ తో పాటు విద్యుత్ శాఖ ఏడిఈ చంద్రశేఖర్ స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

### బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 07.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో దళిత బహుజనులకి రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని సిద్దిపేట



జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. మంగళవారం రాయపోలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలుపరచకపోగా, కొత్త హామీలతో ఊరాటించడం మంచిది కాదని తెలిపారు. విద్య రాజకీయ వెనుకబటు కలిగిన దళిత బహుజనులన్నీ ముందుకు తేవడానికి స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు. స్థానిక సంస్థల్లో సర్పంచులు పదవి కాలం ముగిసిన కొత్తగా ఎలక్షన్లు జరగకపోవడం వలన గ్రామ పరిపాలన కుంటుబడింది. రైతులకి రైతు భరోసా రాకపోవడం వలన పెట్టుబడులకి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పరిపాలన సక్రమంగా సాగాలంటే ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని గజ్వేల్ రామచంద్రం డిమాండ్ చేశారు.

## తడపాకల్ పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్ వితరణ.

ఏర్గట్ల,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 07:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడపాకల్ కి, తాళ్ల రాంపూర్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కిషన్ రెడ్డి గారు ఎలక్ట్రికల్ బెల్ వితరణ చేశారు. పాఠశాలలకు తనవంతు బాధ్యతగా ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో తడపాకల్ పాఠశాలకు అవసర నిమిత్తం ఎలక్ట్రికల్ బిల్ వితరణ చేసానని తెలిపాడు. ఏర్గట్ల మండల తహసిల్దార్ శ్రీమతి శ్రీలత చేతుల మీదుగా ఈ ఎలక్ట్రికల్ బెల్ నీ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావిద్ కు అందజేశారు. పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్ అందజేసిన కిషన్ రెడ్డి గారిని పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ లో అధునిక సౌకర్యాలు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 07:

మార్కెట్ కు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తాం: బోదన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుధర్శన్ రెడ్డి

దేశంలోనే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు ఎంతో ప్రత్యేకత ఉందని తమ ప్రభుత్వం లో ఇందూర్ మార్కెట్ యార్డును దేశంలోని ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా నెలకొల్పే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పోద్దుటూరీ సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ ( పాత గంజ్), హెూల్ సెల్ విజిటేబుల్ మార్కేట్, శ్రద్దనంద్ గంజ్( వ్యవసాయ మార్కెట్ యార్డ్ ) లను మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి, అగ్రీకల్చర్ అండ్ ఫార్మర్స్ వేల్పెర్ కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, మార్కేటింగ్ అధికారులు పరిశీలించారు.

నేతలు, వ్యవసాయ మార్కెట్ అధికారులు మార్కెట్కు వచ్చే రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా సుధర్శన్ రెడ్డి మాట్లాడుతు .. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

నిజామాబాద్ లో పసుపు మార్కేట్ కు ప్రసిద్ధి అని రాష్ట్రంలో నిజామాబాద్ అతిపెద్ద వ్యవసాయ మార్కేట్ అని దానిలో మహిళ రైతులకు అధునిక సౌకర్యలు కల్పిస్తామన్నారు. హెూల్ సెల్ విజిటేబుల్ మార్కేట్ లో అధనపు షెడ్ ల నిర్మాణం కోసం ప్రతిపాధనలు రాగా వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గాంధి గంజ్ ( మహ భూబ్ గంజ్) లో క్లాక్ టవర్ తో పాటు రిటైల్ వ్యాపారులకు సకల సౌకర్యాలు కలిపిస్తామన్నారు. ఈ సంధర్భంగా పసుపు మార్కేటింగ్ ప్రచార రథలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి అధ్వర్యంలో పాలకవర్గం మాజీ మంత్రి సుధర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంధలయ సంస్థ చైర్మెన్ రాజారెడ్డి, మా ర్కేట్ కమిటి డైరెక్టర్లు, మార్కేటింగ్ అధికారులు, నాయకులు నగేష్ రెడ్డి, బాడ్సీ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వంట పాత్రలను శుభ్రంగా కడగాలి: ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 07

కమ్మర్ పల్లి మధ్యాహ్న భోజనం తయారు చేసే ముందు తప్పనిసరిగా వంట పాత్రలను శుభ్రంగా కడగాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అమీర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పూర్తయిన తర్వాత వంట పాత్రలను శుభ్రంగా కడిగి ఉంచాలని, వంట చేసే ముందు మరోసారి వాటిని శుభ్రంగా కడగాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను ఆయన తనిఖీ చేశారు.శు భ్రమైన వాతావరణంలో కలుషితం కాకుండా మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని నిర్వహకులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనాన్ని



అందించాలన్నారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మధ్యాహ్న భోజనాన్ని చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వుతున్న జెసిబి, ట్రాక్టర్ సీజ్

### - పోలీస్ స్టేషన్ కు తరలింపు

ఎల్లారెడ్డి జనవరి 07 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేట శివారులో మంగళవారం అక్రమంగా మొరం తవ్వి, తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు తహసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది పోలీసుల సహాయంతో జెసిబి, ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మహేందర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# గ్రామాలలో పారిశుద్ధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదు

### - రాయపోల్ మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి దేవకి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 07.

గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే సహించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి దేవకి సందర్శించడం జరిగింది. లింగారెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. రాయపోల్ గ్రామపంచాయతీలో కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులంతా హాస్టల్లో సౌకర్యాలు బాగున్నాయని భోజనం బాగుందని తెలిపారు. హాస్టల్లో గదులు ఇరుగ్గా ఉన్నాయని చదువుకోడానికి, పడుకోవడానికి ఒకే గదులు ఉండడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. అనంతరం రాయపోలు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొని మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో జరుగుతున్న పనుల గురించి సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల పట్ల ఏ విధమైన నిర్లక్ష్యం వహించకూడదని తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పాఠశాలలో హాస్టల్లోని విద్యార్థులకు మంచినీటి సరఫరాలో ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలయ్య, మండల పంచాయతీ అధికారి డా.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా వైద్యాధికారి

గజ్వేల్:07 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వన్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ 31 94



ఐఎన్టియుసి 78 52 యూనియన్ టేబుల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సిద్దిపేట లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ రాజ్ కుమార్, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలం నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, అడ్వైజర్ దాసరి సుజాత, ఈ.సీ మెంబర్ బైరు స్వరూప, ల్యాబ్ టెక్నీషియన్ రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలం - బీజేపీ

గజ్వేల్:07 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ సర్కార్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, వెంకటరమణ, అన్నారు.మంగళవారం గజ్వేల్ లో బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ, దారం గురవారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందని, రైతులకు రైతుబంధు 15000 ఇస్తామని, మోసం చేస్తుందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ధరణిలో సమూల మార్పులు చేసి అసైన్ ల్యాండ్, లావని భూమి పట్టా చేసి రైతులకు ఇస్తా అని హామీ ఇచ్చిందని ఆ హామీని తుంగలో తొక్కిందని అన్నారు. మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో ప్రభుత్వం గతంలో తీసుకున్న రైతుల భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ఐఐసి కి దారాదత్తం చేసి బడా కంపెనీలకు వంత పాడిందని, మత్తడి మైసమ్మ దేవాలయం ఉదంతం ఇటీవల మనం చూసామని మత్తడి మైసమ్మ దేవాలయానికి చెందిన భూమి అన్యాక్రాంతమైందని, ఇలా రాష్ట్ర మొత్తం చాలా చోట్ల దేవాలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వెంటనే రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల భూములు పరిరక్షించాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, అయిల మహేందర్, బారు అరవింద్, నాయిని సందీప్, కొనే రాజశేఖర్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు





# ఆర్బాటంగా టీజేఈయూ అధ్యక్షుడు సతీష్ పుట్టినరోజు వేడుకలు సుదీర్ఘకాలంగా జలమండలి కార్మికుల పక్షాన పోరాటం

కంటోన్మెంట్ జనవరి 7 ప్రజాకలం ప్రతినిధి

జలమండలి కార్మికుల పక్షాన పోరాడుతుండటం తన అదృష్టమని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ (టీజేఈయూ) అధ్యక్షుడు చవ్వా సతీష్ కుమార్ తెలిపారు. సయ్యద్ అక్తర్ అలీ ఆధ్వర్యంలో డివిజన్-4 రెడ్ హిల్స్ ప్రాంగణంలో పత్తర్ కా బిల్డింగ్ ప్రాంగణం,డివిజన్- 6 ఎస్ఆర్ నగర్ యూనియన్ ఆఫీస్ లో ప్రాంగణంలో కె. రాజ్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, ఆధ్వర్యంలో చవ్వా సతీష్ జన్మదిన వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు.

జలమండలి ఎంప్లాయిస్, కార్మికులు, సిబ్బంది పక్షాన పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. జనరల్ ట్రాన్స్ఫర్, పదోన్నతల విషయంలో రాజీలేకుండా



పోరాటం చేశామని గుర్తు చేశారు.టీజేఈయూ ఉద్యమాలు, ఆందోళనలతో పాలకులు దిగొచ్చి కార్మికుల హక్కులను అమలు చేశారని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో రిటైర్ మెంట్ గ్రాట్యూటీ-డెత్ గ్రాట్యూటీ అమలు చేసేలా అందరం కలిసి టీజేఈయూ ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. బోర్డు ప్రొసీడింగ్స్ అమలు చేసినా, కార్మికులకు రిటైర్మెంట్, డెత్ గ్రాట్యూటీలు నిల్చిపోయాయని ఆవేధన వ్యక్తం చేశారు.

ఈ సారి టీజేఈయూ వాటన్నింటిని సాధించి తీరుతుందని ధీమావ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్ మాట్లాడుతూ..వెయ్యి మంది వెనక ఉంటే విజయాలు సాధించే నాయకులు ఎందరో ఉంటారని చెప్పారు. అదే వెయ్యిమందిని ముందుండి నడిపించే నాయకులు కొందరే ఉంటారని, ఆ కొందరు నాయకుల్లో సతీష్ ఒకరని కొనియాడారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ ను కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం టీజేఈయూ నాయకులు, కార్యకర్తలు చవ్వా సతీష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.జాంగిర్, అల్లి శ్రవాన్ కుమార్, బి.దేవేందర్, టీ.వి. లక్ష్మణ్, సైద్ హాశం, ఎం.రాజా, బి.నర్సింగ్ రావు,పి.చంద్రశేఖర్, రాజు,ఎం.రామచంద్ర, శ్రీనివాస్ యాదవ్, శంకర్ ప్రకాష్, లక్ష్మణ్ యాదవ్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడండి - కార్పొరేటర్ రోజాదేవి

కూకట్ పల్లి, జనవరి 07, ప్రజా కలం ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ మరియు రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, శానిటేషన్, శివరేజ్ మరియు ఎలక్ట్రికల్




సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న అర్హులైన వాళ్లందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చూడాలని, వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని, సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో త్రీఫేస్ లైన్లు మార్చాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సి ఓ పాపా గౌడ్, టీజీఎస్పీడీసీఎల్ ఏఈ పీరు నాయక్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు, మోహన్ చారి, జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్:07 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



మంగళవారం రోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాజీ ఎఫ్ డిసి చైర్మన్,గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని,నిరుపేదల కష్టాలను చూసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకువచ్చాడని కొనియాడారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో గజ్వేల్-మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియుద్దీన్, కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు బెండే మధు, మర్కూక్ తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, జగదేవపూర్ పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్ బిఆర్ఎస్ నాయకులు కనకయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత

### ఔదార్యాన్ని చాటుకున్న దళిత బహుజన నాయకులు సంపద యాదగిరి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 07.

పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి ఉదయం పూట అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్ కోరారు.

నేటి బాలలే రేపటి పౌరులు అనే ఉద్దేశంతో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు స్థానిక గ్రామానికి చెందిన దళిత బహుజన జిల్లా నాయకులు సంపద యాదగిరి ముందుకు వచ్చి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్, ఉపాధ్యాయులు షకీల్ పాషా, నరసింహులు, సుధాకర్, మైపాల్, జంపన్న, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో గంగపుత్రుల క్యాలండర్ ఆవిష్కరణ



ముంబై, (ప్రజా కలం ప్రతినిధి) జనవరి 07:

ముంబై మహానగరంలో ఎస్సీ ఎస్టీ ఓ/బీసీ కుల ప్రజలు తమ తమ అస్తిత్వం పెంపొందించే కృషిలో ఉన్నారు. తమ జాతి గుర్తింపు సంస్కృతిని బలపరచి దిశలో ఉన్నారు. అందులో భాగంగానే ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం, గంగపుత్రుల కుల దైవం శ్రీగంగాదేవి దేవస్థానం, బెస్తపల్లి దుబ్బపల్లి చందనాపూర్, గ్రామాల శ్రీగంగాదేవి నిత్య దీపారాధన కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సరం “2025 క్యాలెండర్” తయారు చేయడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం సాయంత్రం ముంబైలోని సంతకృజ్ లోగల ఎయిర్ ఇండియా ఏరోప్లేన్ గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం కార్యదర్శి చెన్నంగుల రమేష్ గంగపుత్ర, కోశాధికారి కల్లెడ నరేష్ గంగపుత్ర, ముంబై లక్షట్ పేట్ డైలీ బస్ సర్వీస్ శ్రీసాయి పూజ ట్రావెల్స్ గారిగే కమలేష్ గంగపుత్ర, సహాయ కోశాధికారి కూనారపు లక్ష్మణ్ గంగపుత్ర, సహాయ కార్యదర్శి గుమ్మల లక్ష్మీనారాయణ గంగపుత్ర, సభ్యులు తోకల దేవేందర్, బింగి రాజం, జెల్ల నాగేష్, ముచకుర్తి ధర్మరాజు, ఏరుగట్ల పోశన్న, పోలస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక రత్న అవార్డు అందుకున్న ముచ్చనపల్లి మైసమ్మ




హైదరాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 07:

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన బహుజన సాహిత్య అకాడమీ,ఎనిమిదవ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో ముచ్చనపల్లి మైసమ్మకు కార్మిక రత్న అవార్డు ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు.

ఈ సందర్భంగా ముచ్చనపల్లి మైసమ్మ మాట్లాడుతూ, బహుజన సాహిత్య అకాడమీ అందిస్తున్న అవార్డులు సంఘ సేవకులు, కవులు, రచయితలు, ఎన్జీవోలను ప్రోత్సహిస్తున్నాయని ప్రశంసించారు. నిజామాబాద్ నగరపాలక సంస్థ ఔట్సోర్సింగ్‌లో కార్మికురాలిగా పనిచేస్తున్న తనను గుర్తించి అవార్డుతో గౌరవించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్తెన్నా, పల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉస్మానియా ఉద్యమబిడ్డ దరువు అంజన్నకు నంది అవార్డు

**నంది అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిన మోక్షిత సేవా సమితి**
**కళా రంగానికి ఎనలేని సేవలు అందించిన అంజన్న**
**: ఏమ్మెల్యే పాల్వాయి హరీష్**
**-తెలంగాణ ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన అంజన్న :**
**-అంతడుపుల నాగరాజు**
**-నిరుద్యోగ కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచిన అంజన్న :**
**అనుమోజ్ వెంకటేష్, కిరణ్**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని, 1994లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న, నేడునిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని, వారికి ఉద్యోగాలు రావాలని వాళ్ళకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ... దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని, తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని, మారు మూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని గుర్తు చేశారు. నిస్వార్థ పరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాన అన్నారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్థంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు, దరువు అంజన్న తో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని, వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయం

గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం, అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్, శశికుమార్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో శ్రీ గోదాదేవి ఆచరించిన తిరుప్పావై వ్రతంలో 23వ పాశురము యొక్క విశిష్టత

శ్రీ లక్ష్మీనరసింహ పరబ్రహ్మనే నమః శ్రీ గోదాదేవి ధనుర్మాసంలో ఆచరించిన తిరుప్పావై వ్రతంలో ఈరోజు 23వ పాశురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైభవం తెలియజేయునది కృతయుగంలో స్వామి లక్ష్మీనరసింహుడిగా తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించుటకు అవతరించి లోకంలో భక్తుల మాటను సత్యం చేయుట ఒక గొప్పనైనటువంటి విశ్వాసం కలిగిన భక్తుని రక్షించిన తీరు ఈ అవతారంలోని ప్రత్యేకత స్వామిని గుహ నుండి సింహము వర్షకాలం తదుపరి ఎలా బయటికి వస్తుందో అలా పరమాత్మను వేదములు అనే గుహ నుండి వెలుపలికి వచ్చి సింహాసనం వద్ద కు నడచి వచ్చి నడకలోని అందమును చూపించి ఆ సౌందర్య దర్శనంతో మా మనసులు చల్లబడేట్టుగా మా కోరికలు నెరవేరునట్లుగా అనుగ్రహించమని వేడుకొనుట ఈనాటి ప్రత్యేకత స్వయంభూ పంచనారసింహ క్షేత్రమైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నరసింహ స్వామి వైభవం మనం ఈ పాశురంలో దర్శించి తరించవచ్చు తన భక్తుడైన యాద ఋషి కోరిక మీద స్వామి ఐదు రూపములను స్వీకరించి ఈ కొండపై కలియుగాంతం వరకు ఉండడమే ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యత ఆండాలమ్మ వారు నరసింహ స్వామినే శ్రీకృష్ణుడిగా శ్రీరాముడిగా వామనమూర్తిగా అన్ని అవతారములలో ఉండు స్వరూపముగా దర్శించినది కనుక 30 రోజుల ఈ వ్రతం యొక్క సమగ్ర సంపూర్ణ ఫలితం ఈనాటి పాశురం ద్వారా మనం పొందవచ్చు ఆకలి దప్పికలు లేని అవతారం నరసింహ అవతారం భక్తుల రక్షించు అవతారం నరసింహ అవతారం వేదము ప్రశంసించిన అవతారం నృసింహావతారం ప్రహ్లాదుడిని



మన్నింపు కోరిన మహోన్నతమైన అవతారం నరసింహ అవతారం ఒకవైపు ఆగ్రహం మరొకవైపు అనుగ్రహం రెండూ కలిసిన అద్భుతమైన అవతారం నృసింహావతారం వైశాఖమాసం చతుర్దశిది స్వాతి నక్షత్రం స్వామి ఆవిర్భవించిన శుభ దివసం అండాలు తల్లి ఈనాటి ఈ పాశురంలో మనకు ఆనాటి నరసింహ వైభవాన్ని తెలియచేయడం గొప్ప ఆనందాన్ని ఫలితాన్ని అందించేది అని పెద్దలు అంటారు మార్గశీర్ష మాసంలో నరసింహ స్వామి దర్శనం నరసింహ నామ జపం నరసింహ సన్నిధిలో గడపడం ఉత్తమ ఉత్తమమైన ఫలితములు పొందగలమని అనేక పురాణములు పేర్కొనుచున్నవి సుమారు పాతిక లక్షల మంది గోపికలు ఈ వ్రత ఫలితం స్వామి సందర్శనంచే పొందినట్లు కనబడుచున్నది ఎంతో మహత్తరమైన విలక్షణమైన నరసింహ స్వామిని స్మరిద్దాం స్వామి అనుగ్రహం పొందుదాం

(రచయిత)
శ్రీమాన్ దరురి రామానుజాచార్యులవారు
యాదగిరిగుట్ట సంస్కృత విద్యాపీఠం రిటైర్డ్ ప్రిన్సిపల్

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తా

**-కార్పొరేటర్ ప్రేమ్ కుమార్**



మల్కాజిగిరి,జనవరి07, (ప్రజా కలం ప్రతినిధి)

అర్హులైన వారికి ఇందిర మైండ్లు వచ్చేలా చూస్తామని ఈస్ట్ ఆనంద్ బాబు డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తెలిపారు డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో మంగళవారం కార్పొరేటర్ ఆర్ పి లు అఖిల శ్రావణి లతో కలిసి ఇండ్ల సర్వేలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అర్హులైన వారికి అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు,కిషోర్, మోహన్,సలీం,రంగమ్మ,లక్ష్మి అత్తర్ తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డబ్బులు మహాప్రదర్శన విజయవంతం చేయండి

**-రామచందర్ మాదిగ ఎంఎస్ పి జాతీయ నాయకులు,కళామండలి ఇన్చార్జ్**

మల్కాజిగిరి,జనవరి 7 (ప్రజా కలం ప్రతినిధి)

ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్ ఎస్ పి జాతీయ నాయకులు, కళామండలి ఇన్చార్జి కేశపాక రామచందర్ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శన విజయవంతం చేయడం కోసం జరగనున్న కార్యక్రమానికి మంగళవారం మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కళామండలి రథం బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ మహా ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ఇప్పటికే కవులు రచయితలు,కళాకారులు, గాయకులు,డప్పు కళాకారులు,మేధావులు,సినీ ఇండస్ట్రీ పెద్దలు తమ మద్దతును తెలియజేయడం కాకుండా ప్రత్యక్షంగా పాల్గొంటామని కూడా ప్రకటించారని అందులో భాగంగానే హైదరాబాద్ తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి బషీర్ బాగూ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ఫిబ్రవరి 7న జరిగే ప్రదర్శనకు పల్లెకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులతో బయలుదేరే రథాల ర్యాలీ జరుగుతుందని ఆ కార్యక్రమానికి మల్కాజిగిరి నుంచి బయలుదేరడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి పది జిల్లాలకు వెళ్ళవలసిన రథాలు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి వారి వారి జిల్లాలకు కళాకారులతో వెళ్లి ప్రతి ఒక్కరిని జాగరుతులను పాట మాట ద్వారా చేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విజయ రావు మాదిగ,స్వామి సీనియర్ జర్నలిస్టు మనోహర్,నర్సింగ్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ లో టిమ్స్ సేవలు

## -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి- నిర్మాణ పనులు పరిశీలన,80శాతం పూర్తి

కంటోన్మెంట్ జనవరి 7 ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ అల్వాల్ లో నిర్మిస్తున్న టిమ్స్ హాస్పిటల్ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించారు. టిమ్స్ హాస్పిటల్ పనులు ఆగస్టు చివరికల్లా పూర్తి చేసే అవకాశం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ మాసంలో ప్రారంభోత్సవం చేసేందుకు ప్లాన్ చేసినట్లు వివరించారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల సమయంలో కోడ్ కారణంగా నిర్మాణ పనుల్లో ఆలస్యమైందన్నారు, కానీ తాజాగా పనుల్లో వేగం పెంచినట్లు తెలిపారు. త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆధేశాలు జారీ చేశారు. మరోవైపు టిమ్స్



ఆసుపత్రి నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయని మరో ఎనిమిది నెలల్లో పూర్తి చేయనున్నారని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

**పేదలకు నాణ్యమైన వైద్యం:మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యఆరోగ్య సేవలు అందించడానికి కట్టుబడి ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ హాస్పిటల్ సేవలు ప్రారంభమైతే కంటోన్మెంట్ తో పాటు నగరంలోని ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న జిల్లాల ప్రజలకు సేవలు అందుతాయని స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్య చికిత్స ఇక్కడ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,కాంగ్రెస్ నేతలు, పార్టీ కార్యకర్తలు, వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కష్టపడి పనిచేద్దాం,సత్వర సేవలు అందిద్దాం: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**జేఈఏ, టీజీవో, టీఎన్జీవో, ఫైనాన్స్ వింగ్ డైరీల ఆవిష్కరణ**

హైదరాబాద్, జనవరి 7 (ప్రజాకలం ప్రతినిధి):

జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్, టీజీవో, టీఎన్జీవో, ఫైనాన్స్ వింగ్ డైరీ, టేబుల్ క్యాలెండర్లను ఎండీ అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ గతేడాది జలమండలి ఉద్యోగులు, సిబ్బంది అంతా కఠిన పరిస్థితులు ఎదుర్కొని నిలిచారన్నారు. వేసవిలో తాగునీటి డిమాండ్ ను సమర్థంగా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. జలమండలి ఉద్యోగుల విధి నిర్వహణలో రోజూవారీ సమస్యలను పరిష్కరించే పరిస్థితి ఉందని, ఉన్న శక్తి మొత్తం అందుకే ఖర్చవుతుందని వివరించారు. ఈ కారణంగా ఇతర పనులపై దృష్టి సారించలేకపోతున్నట్లు తెలిపారు. రోజూవారీ సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించడమే ఉత్తమని యోచించి 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ప్రారంభించడంతో సత్వర ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. రోజూ వచ్చే ఫిర్యాదులు 30 శాతం తగ్గినట్లు వెల్లడించారు. దీనిపై ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. మరో 90 రోజుల పాటు ఈ డ్రైవ్ కొనసాగించేలా ఆదేశాలు జారీ చేశారు.

**వేసవి నీళ్ళు కోసం జలమండలి ప్రత్యేక కార్యాచరణ**

ఈ సారి వేసవిని ఎదుర్కోవడానికి అన్నివిధాలుగా సిద్ధంగా ఉన్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 15 నుంచి జూన్ 15 వరకు120 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వివరించారు. ఈలోగా అన్ని పనులు పూర్తి చేయాల్సి ఉండగా, కావాల్సిన సామగ్రిని సమకూర్చుతామన్నారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ ఉద్యోగులు గతేడాది వేసవిలో సమర్థంగా పనిచేశారని చెప్పారు. ఈ సారి సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, జేఈఏ అధ్యక్షుడు రాజశేఖర్, టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహేష్ కుమార్, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com